


### ప్రభువగు యెహోవాయే నాకు బలము

# HANNA KRUPA

సంపుటి : 6  A Christian Devotional Monthly Magazine  సంచిక : 9

Founder :
**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :
**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)


## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| బ్రాహ్మణ పూజారి..... | టాలెంట్ ఫర్ క్రైస్ట్, సికింద్రాబాదు | 4 |
| యజ్ఞము... | కీ॥శే॥ పండిట్ సి.హెచ్. ఫ్రాన్సిస్ | 6 |
| ధవళ సింహాసనము | శ్రీ జడ్. సి. దేవదానం, కర్నూలు | 8 |
| అపొస్తలుడైన ఎబినెజరు | అనువాదం : యస్.ఎ.టి.ఆర్.ప్రసాద్ | 10 |
| మదర్ థెరిస్సా | యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 12 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 14 |
| ఫిబ్రవరి నెల ప్రశ్న | హన్నాకృప డెస్క్ | 16 |
| పుస్తక సమీక్ష | మల్లవరపు ప్రభాకరరావు, హైదరాబాద్ | 17 |
| బ్రదర్ భక్తసింగ్ | డా॥ పి. చంద్రశేఖరరావు | 18 |
| కనువిప్పు | బొకినాల ఇశ్రాయేలు, విజయవాడ | 19 |
| విశ్వాసకర్త యేసుప్రభువు | హన్నాకృప డెస్క్ | 20 |
| సాక్ష్యము | యస్.ఏ.టి.ఆర్. ప్రసాద్ | 21 |
| మీ పిల్లల కోసం ఏడ్వండి | హన్నాకృప డెస్క్ | 22 |
| కృతజ్ఞత | హన్నాకృప డెస్క్ | 23 |
| సువార్తలలోని యేసు కథ | కొడవటికంటి | 24 |
| ఇయ్యుడి అప్పుడు... | కల్వరి సుధాకర్, ఒంగోలు | 25 |
| ప్రయాణంలో మజిలీ | హన్నాకృప డెస్క్ | 26 |
| News | Desk | 27 |



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప,

54-1-23 (A), కృపాదానంవీధి, క్లొపేట, 6వ లైను, ఒంగోలు- 1.



Hon. Editor :
**A.N.R. Zakkam**
D.G.M., SOMA Enterprises, Rajasthan

Hon. Advisor :
**Yadavalli Prasada Rao**
D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :
**Dr. Y.S. Purushottam Reddy**
Superintendent, Rajareddy Hospital
Pulivendula

**Rev. Dr. K. Joseph**
Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**
Director, Good News Messenger, Guntur


**చందా వివరములు:**

సంవత్సర చందా : రు. 150-00
జీవిత చందా : రు. 3000-00
పోషక చందా : రు. 5000-00

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362
బ్రాంచి నెం. : 0890
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కె. సామ్యేల్ రాజేంద్ర
6వలైను, క్లొపేట, ఒంగోలు

# నా కుటుంబము

దేవుని ప్రణాళికలు ఎన్ని? అన్నిటిలో 'కుటుంబము' అనేది అతి ప్రాముఖ్యమైనదిగా ఆయన భావించాడు. అందుకే ఆదామును నిర్మించిన దేవుడు అతనికి కుటుంబ మును ఏర్పాటు చేసిన దాకా నెమ్మదిగా లేదు. ఆడ మగ కలసి సంతానము సంపాదించినప్పటికి ఆ సంతానము కుటుంబంగా జీవించసాగింది మానవులలోనే.

కుటుంబము ఏర్పాటు దేవుని ద్వారానే జరగాలి. కుటుంబం ఏర్పడిన తర్వాత దేవుడు పెట్టిన కట్టడలోనే పరిపాలించాలి. పాతనిబంధన అంతా కుటుంబాల కథలే. కుటుంబ యజమానినిబట్టి కుటుంబం. నోవహు నీతిమంతు డైనందున, నీతో నా నిబంధన స్థిరపరచుదును. నీవును నీతో కూడ నీ కుమారులును, నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను అన్నాడు. నోవహు నీతిమంతుడు అని ఎలా సర్టిఫికేట్ ఇవ్వబడింది. అంటే తన ముగ్గురు కుమారులను భయభక్తులతో పెంచాడు. తన కుటుంబాన్ని రక్షించుకున్నాడు. యోబు పిల్లలందరి కొరకు ఉదయాన్నే నిద్రలేచి ప్రార్ధించేవాడు (బలి అర్పణ).

అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును ప్రార్ధనలో నడిపించినట్లు ఒక్కగానొక్క కుమారుడైన దేవుని చిత్తానికి లోబరచినట్లు రాజకుమారునివంటి ఇస్సాకు తండ్రికి లోబడి తండ్రి నిర్ణయించిన పిల్లను వివాహమాడినట్లు చూస్తాము. అలా ఇస్సాకును పెంచాడు. అయితే ఇస్సాకు తన తండ్రి తనను పెంచిన విధంగా తన పెద్దకుమారుని పెంచనందు వల్ల ఎటువంటి పరిణామాలను ఎదుర్కొన వలసి వచ్చింది.

అయితే యాకోబు తన ప్రియకుమారుడైన యోసేపును 18 సం॥ల వయస్సు వచ్చే వరకు దేవునితో పెంచినందు వలన యోసేపు పోతీఫరు భార్యతో –నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టు కొందును అంటాడు?

సమూయేలును తన తల్లి ఎలా దేవునిలో పెంచిందో మనకు తెలుసు. కనిష్టుడైన దావీదును అతని తల్లి ఎలా పెంచిందో కీర్తనల గ్రంథంలో రెండుసార్లు చెప్పబడింది. కాబట్టి కుటుంబము యొక్క శాంతి సమాధానములు, నెమ్మది ఆ యింటి యజమానుని మీద, యజమానురాలి మీద ఆధారపడియుంటుంది. ఈ లోకంలో దేవుడు ఎవరిని చెడ్డవారిగా పుట్టించలేదు. కేవలం తల్లిదండ్రుల పెంపకంలోనే బిడ్డలు మంచివారుగా గాని చెడ్డవారుగా గాని తీర్చబడతారు.

నా చిన్నతనంలో ఓ రిటైర్డ్ పోలీసు ఆఫీసరుగారు నివశించారు. వారికి చాలామంది పిల్లలు ఉన్నారు. అందరూ యోగ్యులుగా ఉండేవారు కాని అందరికంటే జ్యేష్టుడు అయోగ్యంగా తిరుగుతుండేవారు. ఆ యింటి యజమాను రాలే ఇందుకు కారణం. ఏమిటి? అన్నాను. మేము దేవునిలో లేనప్పుడు వాడు పుట్టేడు. వాన్ని మేము పట్టించుకోలేదు. అయితే మేము ప్రభువులోనికి వచ్చిన పిల్లలు ప్రభువులో పెరిగారు అని చెప్పింది. అప్పుడు నేను చిన్నవాడిని. ఇప్పుడయితే ప్రభువును మీ జ్యేష్టునికై ప్రార్ధించండి. అడుగుడి మీకివ్వబడును అని ప్రభువు వాగ్దానము మనకు ఉన్నది కదా!

నా బిడ్డలనందరిని నీసన్నిధిలో పెరుగనివ్వు అని పట్టుదలతో ప్రార్ధించు అని చెప్పే వాడిని. దేవునికి అసాధ్యమై నది ఏదైనా కలదా? నాకు తెలిసిన ఓ సువార్తికుడు ఎంతో గొప్ప సేవచేసి అనేకులను దేవుని వైపునకు తిప్పాడు. ఆయన వృద్దుడైన తర్వాత తెలిసికొన్నాడు. తన కుటుంబ సభ్యుల కొరకై ఆయన ప్రార్ధించలేదని అప్పటికి అంతా అయిపోయింది.

కాబట్టి మనం బిడ్డలలో చిన్నప్పుడే మంచి విత్తనం విత్తితే మంచి పండును కోస్తాము. కుటుంబం కొరకు ఎన్నో శ్రమలు పొంది ఇల్లు కట్టుకొంటాము, ఆస్తి సంపాదిస్తాము. కాని, కీర్తనల గ్రంథంలో నేను చిన్నవాడినై యుంటిని. ఇప్పుడు ముసలివాడనై యున్నాను. అయినను నీతిమంతుని పిల్లలు విడవబడుటగాని వారి సంతానం బిక్షమెత్తుటగాని నేను చూడలేదు అని దావీదు కీర్తనలు 37 అద్యాయంలో అంటున్నాడు. యోహోవాయందు భయభక్తులు కలిగి యుండుట బహుధైర్యము పుట్టించును. అట్టివాని పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు. కనుక మన కుటుంబాన్ని మనం ప్రేమిస్తే మనం యెహోవాయందు భయభక్తులు కలిగివారిని పెంచితే చాలు.

# బ్రాహ్మణ పూజారి సత్యాన్వేషణ

**" విహ్వ్య గోప్తారాం మహక్యాదధిన కర్యంతి హన్వా యాన సర్వతాసీన్ "**

మా మాట వినండి మీరు పట్టిన కుందేలుకు మూడే కాళ్ళని అనవద్దు. మేము క్రైస్తవులమైనను విగ్రహారాధనలో నుండే వచ్చినవారము. మాకేవైన ఇలాంటివి జరిగినపుడు మా ఇంట్లోవాళ్ళు మా కొరకు ఇటువంటి మ్రొక్కుబళ్ళు చెల్లించుతునే యుంటారు. అందులో ఆనాడు సోమవారమయె అది ఈశ్వరుని పూజించేదినము మీ భార్య గర్భములో యున్న శిశువుపై బలమైన దోషముంటుంది సుమండి." అని పరిపరి విధములుగ మమ్ము లను అధైర్యపరిచే మాటలు మాతో వారు చెప్పుటకు వారిని దుష్టుడు (సాతాను) సాధనములుగ ఉపయోగించుకొను చున్నాడని నేను దేవుని కృపద్వారా గ్రహించగలిగితిని. నేనును నా సతీమణియు ఉపవాసముండి దివారాత్రులు పట్టుదలతో ప్రార్ధన చేసితిమి. ఒకనాటి రాత్రి కన్నీరుకార్చి మొఱ్ఱపెట్టుచు నిద్రపోతిమి. మరునాడు మధ్యాహ్నము ప్రార్ధనసమయమందు దర్శనములో ఒక చక్కని అబ్బాయిని ఎత్తుకొనియున్న ఒక దివ్య పురుషుడు ఆమె చేతుల్లో పెట్టి వెళ్ళిపోయినట్లు చూడగలిగెను. ఈ సంగతి నేను తెలిసికొని దేవునకు కృతజ్ఞత స్తోత్రములు చెల్లించితిని.

సాతాను అంతటితో మమ్ములను విడువక ఆఫీసులో నా పైనున్న అధికారులతో నాకు అసమాధానము కలిగించెను. తత్ఫలితంగ వారు నన్ను టెంపరెరిడ్యూటిలో బుక్‌చేసిరి. టెంపరెరి డ్యూటి అనగా నా కుటుంబము టేంగావేలిలోనే ఉంటుంది. నేను కొన్ని వందల మైళ్ళుదాటి మంచుకొండలలో గల వేరే డివిజన్లలో పనిచేస్తూ నెలకొకసారి వచ్చి కుటుంబానికి అవసరమైనవి ఏర్పాటుచేసి తిరిగి మరల వెళ్ళిపోవాలసి యుండెను. రెబక్కాగారికి తెలుగు, ఒరియా భాషలు తప్ప మరి యే భాషలురావు. అచ్చట లుస్సాయిభాష, అస్సామిభాష, గోర్ఖాభాష, హిందీభాష, ఇంగ్లీషుభాష మాట్లాడుదురు. ఈమెకు భాష ఒక సమస్య ఆయెను మా ఇంటిలోనున్న మా ఆత్మీయ కుమారుడు జాన్ జంగ్ బహదూర్ అప్పటికి ఉద్యోగంలో చేరియున్నాడు. గనుక ఈమె ఒంటరిదాయెను. కావలసిన వన్నిటిని ఇంటిలో ఏర్పరిచి ప్రార్ధించి ప్రయాణమునకు నేను సిద్ధమైతిని ఇంతలో డ్రైవరు జీపుతో సహావచ్చి నన్ను తీసుకొని వెళ్ళుటకు పంపబడెనని నాతో చెప్పెను. మా నూతనదాంపత్య జీవితములో ఒకరినొకరు ఎడబాటు కలుగుట అది మొదటి సారి. నేను నా భార్యయొద్ద వీడ్కోలు తీసుకొని హెలిపేడ్ గ్రౌండుకు వెళ్ళితిని అంతవరకు నేను డ్యూటిలో వెళ్ళవలసిన స్థలము నాకు తెలియదు. ఆ ప్రదేశము ఇండో-చైనా సరిహద్దు కనుక ప్రతి ఒక్కటి అతి రహస్యంగా అకస్మాత్తుగ తెలియజేయ బడుతుంది అప్పుడు నేను ఆర్డర్సు అందుకొన్నాను. నేను వెళ్ళవలసిన స్థలము బైసాఖీ అని తెలుసుకున్నాను. చాలా భయముకలిగినది. బైసాఖీ బహు భయంకరమైన మంచు కొండ. అచ్చట 24 గంటలు మంచు వర్షమువలె కురియును. అక్కడ ఫ్రెష్ భోజనము లభించదు. కొన్ని సంవత్సరాల క్రిందట టిన్నులతో ప్యాక్‌చేసి సీల్‌చేయబడిన ఆహార పదార్ధ ములు లభించును. వాటిని స్టఫ్‌ఫుడ్ అని గాని, లేక టిన్‌ండ్ ఫుడ్ అని గాని అంటారు అచ్చటకు వెళ్ళిన అనేక ప్రజలకు ప్రాణవాయువు చాలా తక్కువగా ఆ ప్రాంతములో ఉండుటచేత ముక్కునుండి రక్తముకారి వైద్యశాలలో చేర్చబడిన పిమ్మట కొద్దిక్షణములలో మరణించుచుండెడివారు. స్టఫ్ ఫుడ్ అను ఆహారాన్ని భుజించుట ద్వారా కడుపులో గ్యాస్ ఫార్మేషన్ అయి మెడికల్ కేటగిరి, మెడికల్ బోర్డుద్వారా డౌన్ చేయించుకొని ఇండ్లకు వెళ్ళిపోయినవారు అనేకులున్నారు. ఆ మంచుకొండ లలో నడుచుట ద్వారా పాదములయొక్క వ్రేళ్ళకు భయంకరమైన రోగము సంభవించి మోకాళ్ళవరకు కాళ్లు తీయించుకొని కుంటివార్తై ఇండ్లకు తిరిగి వెళ్ళిపోయినవారు అనేకులున్నారు. అటువంటి భయంకరమైన స్థలము, ఆ బైసాఖీ. నేనచ్చటకు టెంపరేరీ డ్యూటీ చేయుటకు పంపబడితిని. అక్కడ దినములు బహు కష్టతరముగ గడుపు చుండెను.

ఒకనాటి రాత్రి నేను వేదనతో ప్రభువుయొద్ద మొఱ్ఱ పెటతిని. ఆ రాత్రి ప్రభువు నాకుమారుడా! పరవస్తూ: బైసాఖీ లోను, సురానాంగ్‌లోను మరియు తవాంగ్‌లోను నాకు చాల పనియున్నది. అందులకే నీవిక్కడికి పంపబడితివి. దిగులు చెందక ధైర్యము వహించుము. నేను నీకు తెలియ జేయునది నీవు చేయుటకు సిద్ధపడుము. నీకు తోడై యుందును." అని మాట్లాడు స్వరము నిద్రలో నేను వింటిని. దిగ్గునలేచి నా బంకర్‌లో నేను వంటరిగా ప్రార్ధించుకొంటిని. బంకర్ అనగా భూమిక్రింద స్వరంగములోనున్న ఒకగది. అటువంటివి మంచుకొండల ప్రాంతములలో ప్రభుత్వము వారు కట్టించెదరు.

నురానాంగ్ అనగా అది ఒక స్థలము పేరు. అదియు బైసాఖీ వలె భయంకరమైన స్థలము. తవాంగ్ అనగా బైసాఖీ, నురా నాంగ్‌ల కంటె బహు భయంకరమైన స్థలము. బైసాఖీ నుండి కొన్ని వందల మైళ్ళదూరములో నున్నది ఈ తవాంగ్ అనునది ఒక పెద్ద మంచుకొండపైన ఉన్నది. అదే కొండ దిగువున చైనా కాపురస్తులుంటారు. పైనుండి క్రిందికి మూడు కిలోమీటర్లు ప్రయాణం చేసిన చైనాలో ప్రవేశించ వచ్చు. బైసాఖీలో మూడు మాసములు పనిచేసిన పిమ్మట ఆ ప్రాంతమంతట ప్రభువు నన్ను అందరితో పరిచయం చేసెను అచ్చటనున్న బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎడ్మినిస్ట్రేటివ్ జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్, సుబేదార్ మేజర్. సోల్మాన్‌గారు అనేక విషయములు నాతో ముచ్చటించిరి. వారి సంభాషణద్వారా చాలామంది క్రైస్తవులు ఆయా రాష్ట్రములకు చెందినవారు. ఆయా తరగతులకు చెందినవారు బైసాఖీలోను, నురానాంగ్ లోను, మరియు తవాంగ్‌లోనున్న 3 బ్రిగేడ్స్‌లో నున్నారు. ఈ మూడు ప్రదేశములలో మూడు సంఘములు గలవు. అనేక సంవత్స రాలనుండి ఈ మూడు సంఘములు మూయ బడియున్నవి. నడిపించే నాథుడులేక ఆదివారము ఆలయము తెరవబడుట లేదు అని తెలుసుకొంటిని.

సోల్మాన్ గారు దైవకార్యములందు అత్యంత ప్రీతి గల వారు. నా సాక్షమువిన్న పిమ్మట " అయ్యా! తమరు దేవునిచేత పంపబడినవారని విశ్వసించుచున్నాను. చెదరిపోయిన గొఱ్ఱె లను చేరదీయుటకు  తమరిచ్చటకు పంపబడియున్నారని గ్రహించ గలుగుచున్నాను. మా బ్రిగేడ్ కమాండర్‌గారు క్రైస్తవులు. అనేక పర్యాయములు వారు నాతో మూయబడిన గుడితలుపులు తెరచుటకు  బహు కుతూహలము కలిగి యున్నట్లు మాట్లాడిరి. "మీ విషయం వారితో ఒక్కాణించి వచ్చే ఆదివారము పది గంటల నుండి ఒంటిగంట వరకు బ్రిగేడ్ చర్చిలో ఆరాధన జరపబడునట్లు క్రైస్తవులందరు ఆరాధనలో పాల్గొనునట్లు ఆర్డర్సు జారీచేయించగలను. తమరు ప్రార్థన పూర్వకముగ ఆరాధన నడిపించుటకు సిద్ధపడండి." అని చెప్పి నా యొద్ద సెలవు తీసుకొనిరి. మరునటి దినము సాయంకాలము బ్రిగేడ్ కమాండరుగారు తన చాంబర్‌లోకి నన్ను పిలిపించి నాతో అనేక విషయములు సుమారు రెండుగంటలు మాట్లాడిరి. తన సాక్షము నాతో చెప్పి నా సాక్షమును వినగోరిరి. " ఆదివారము చర్చిలో చెప్తాను." అని వారితో అన్నాను. రాత్రి వారియొద్ద అల్పాహారము పుచ్చుకొని – సోల్మాన్‌గారితో గూడ కలిసి మోకరించి అందరము ప్రార్థించితిమి.

సెప్టెంబరు నెల 1977వ సంవత్సరం రెండవ ఆదివారం అది. ఉదయం 10:30 గంటలైంది. గుడినిండా జనములు కూడియున్నారు. అరికాలు మోపుటకు గూడ గుడిలో స్థలములేనందున అనేకులు గుడిబైట కిటికీలు, ద్వారములచుట్టు నిలబడి యుంటిరి. బ్రిగేడ్ కమాండర్ గారు అది చూచి బహు సంతోషించిరి. గుడిబయట ప్రజలు కూర్చొనుటకు సౌకర్యముగ నుండునట్లు ఒక టెంట్ వేయించారు. నా సాక్షము విన్న పిమ్మట అనేకమంది అన్యులు గూడ అచ్చటికివచ్చిరి. దివ్యమైన పరిచర్య, ప్రభువు ఆ ప్రాంతములో జరిగించెను. అనేకులు దుర్వ్యసన ములు విడిచి ప్రభువు తట్టు తిరిగిరి. దేవుని ఘన నామమునకు స్తోత్రములు కలుగును గాక: మూడు మాసములు పిమ్మట "ప్రయాణమునకు సిద్ధపడుము. నా కుమారుడా! ఇచ్చట బైసాఖీలో నీవు చేసిన కార్యమునే, నురానాంగ్‌లో చేయవలసి యున్నది. నీకు ముందుగా నేను వెళ్లుదును. భయపడకుము." అని ప్రభువు స్వప్నములో స్వరమువినిపించెను. వారము దినములు పిమ్మట డ్రైవర్ రామాసింగ్. జుంగా (అనగా కారులాంటిది) తీసుకొని నా యొద్దకు వచ్చెను. వెంటనే నాకు ఆర్డర్సు ఇచ్చారు. " పంపబడిన జుంగాలో ఆఫీసు సాగ్రిని తీసుకొని నురానాంగ్ వెళ్ళి అచ్చట మరల ఆర్డర్స్ పొందువరకు అచ్చటనే పనిచేయాలి " అని ఆజ్ఞ పొందినవాడనై ప్రయాణ మైతిని. జుంగా ముందుకు సాగుతున్నది. వాతావరణము దట్టమైన మేఘములతో నిండియున్నది. మంచు, వర్షమువలె కురియుచున్నది. కొండలు దాటిపోవుచుండగా ఒక కొండలో వర్షమైతే మరియొక కొండలో మంచు కురియుచున్నది. మా జుంగా కుడి ఎడమల వైపు తిరుగుచు పోవుచున్నది. మంచుమీద జుంగా పరుగెదుచున్నది, ఎడమవైపుకు తిరుగవలసిన మార్గమది మేము కొండలచాటున యుంటిమి. అచ్చట దట్టమైన మేఘ మొకటి యున్నదని మాకు తెలియదు. కొండలపైనున్న బాట ఇరుకైనది. ప్రతిచోట కర్వ్‌లుంటాయి. మౌంట్ స్లయిడింగ్స్ హెచ్చుగా ఉంటాయి. తెలియకుండగనే ప్రతిక్షణము మౌంట్ స్లయిడింగ్స్ అవుతుయుంటాయి (అనగా వర్షము మంచు, గాలి నీటిద్వారా కొండలుతెగి రోడ్లమీద పడుతుంటాయి) నేను జుంగా వెనుక సీటులో కూర్చొని బైబిల్ చదువుకొంటున్నాను అకస్మాత్తుగా "మర్‌గయే సాహెబ్" (చనిపోయామ్ సార్) అని ఒక పెద్ద చావుకేక రామాసింగ్ వేయడము, జుంగా అకస్మాత్తుగా ఆగిపోవడము, ఆగిపోయిన జుంగా చక్రాలు ముందుకు జారిపోతూ క్రింద పడిపోవడము బైబిలు చదువుతున్న నేను తలపైకెత్తి ముందుకు చూచి విషయాన్ని గ్రహించి భయముతో సొమ్మసిల్లి పోవడం ఇవన్నియు బహుకొద్దిక్షణాల్లో జరిగి పోయినవి.     (సశేషం)

# యజ్ఞము



పండిత సిహెచ్. ఫ్రాన్సిస్

చున్నాడు. సర్వ ప్రపంచము పరమాత్మయందు ఏక దేశీయ మైయుండినను ఆయన ప్రతి పరమాణువు నందును వుండ గలడు. ఆయన దూరమున నున్నాడు, దగ్గర నున్నాడు. ఏకకాలమునందే భూమ్యాకాశములందుండగల విభుడగుటచే ఆయన మానవ రక్షణార్ధము భువిపై నవతరించిన మాత్ర మున ఆయన సర్వవ్యాపకత్వాది గుణములు నష్టమైపోవు. ఆయన సర్వశక్తిమంతుడు.

సూర్యుడు గగనమందొక స్థలముననేయుండినను అతని స్వరూపకాంతులను అనేక దేశస్థులు ఏకకాలమందే జూచుటలేదా? దేవునిచే సృజింపబడిన ఒక జ్యోతికే అంత శక్తిసామర్ధ్యములు కలిగియుండ ఇక దేవుడెంత సమర్ధుడో ఎవరికెరుక?

**1) జననము:** మనుష్యుడు దేవుని కుమారుడై యుండుటచే ప్రతివాని యందు భగవదంశయుండును. **2) ఆవేశము :** జ్ఞానులు పలుకు వాక్కు పరబ్రహ్మ స్వరూప మందురు. ఋషి, ప్రవక్త, పైగంబరు, దీర్ఘదర్శి దైవాత్మచే ఆవేశింపబడి దేవోక్తులు పలుకుచుందురు.

**3) అవతారము:** ఇది మానవ బుద్ధికి అందదు. కాని దానిని అంగీకరించ వలసినదేనని బుద్ధిమంతులు చెప్పుదురు.

దేవుడు తన భక్తులగు దీర్ఘదర్శులకు లోక రక్షణార్ధమై చేయనున్న యజ్ఞములను వందల, వేల సంవత్సరములకు పూర్వమే తపస్సమాధిలోనో లేక దర్శనాయంత్రమందో ప్రత్యక్షపరచుటచే వారు జరుగనున్న ఆ మహాబలిని భూత భవిష్యత్కాలానుగుణముగా ప్రవచించిరి.

ఆర్య, యూదా, మహమ్మదీయ మత గ్రంథములందు గల "అజామేధము"నుగురించి తెలిసికొంటిమేని అది జగద్రక్షకుడగు ప్రజాపతి చేయనైయున్న మహా యజ్ఞమున కెట్లు సాదృశ్యముగానున్నదో గ్రహింపగలము.

**అజామేధము :**

1. మచ్చలేని మేక కావలెను.
2. దాని తలకు బలుసుకంప చుట్టవలెను.
3. దానిని యూప స్థంభమునకు కట్టవలెను.
4. నాలుగు కాళ్ళలోను మేకులు కొట్టవలెను.
5. మేకకు కప్పిన పచ్చడమును నలుగురు ఋత్వికులు పంచుకొనవలెను.
6. దాని ఎముకలలో నొకటియు విరువరాదు.
7. మేకకు సోమరసము త్రాగించవలెను.
8. దానిని వధించిన పిమ్మట ప్రాణప్రతిష్ట చేయవలెను.
9. దాని మాంసమును భుజింపవలెను.

అని వివరింపబడుటచే రానున్న నిష్కళంక దైవావతార మూర్తియొక్క లోక రక్షణార్ధ మరణమందు పై సూచనలకు సరియైన యర్ధానుగుణ్యమగు సంగతులు జరుగవలెనని బోధపడుచున్నది. కాని భగవంతుడవతరించి పాపులను రక్షించుటకై యజ్ఞపశువుగా చనిపోయి మృత్యుంజయుడైనట్లు మనదేశపు అవతార చరిత్రలయందు గానరాదు. అయితే మన ఆసియా ఖండమందే మధ్యధరా సముద్ర తీరమందున్న భూమధ్య దేశమగు పాలస్తీనా దేశము (ఇశ్రాయేలు) నందొక పరిశుద్ధ కన్యక గర్భమున నుద్భవించిన దైవావ తారునియందీ లక్షణములన్నియు నున్నటుల గ్రహింపగలము. కేవలము నిష్కంళంకుడై పరమ పవిత్ర జీవితము గలిగియుండి మర్త్యా మర్త్యతలు అనగా దైవత్వ, మానవత్వములు మూర్తీభవించి కలసియుండిన ఈయన తాను మానవ రక్షణార్ధము యజ్ఞమై చనిపోయి మృత్యుంజయుడనై జీవింతునని మొదటి నుండియు చెప్పియుండెను. పాపాసక్తులై ఈయన బోధనా జీవితము జూచి అసూయచే తనను జంపనుద్దేశించిన దుర్మార్గులకు తనంతట తానే పట్టుబడి, పురుష సూక్తమందలి విరాట్పురుష యజ్ఞము వలె నా దుష్టు లచే జంపబడి మరణమును జయించి లేచిన విధమును జూడగా ఋగ్వేదమందు యజ్ఞ పశువునుగూర్చి వివరింప బడిదంతయు నీ క్రింది విధముగా నీయనయందు నెరవేరినట్లు విశదమగుచున్నది.

**యజ్ఞపశువు :** 1) మచ్చలేని మేక కావలెను. 2) దాని తలకు బలుసుకంప చుట్టవలెను. 3) దానిని యూప స్థంభమునకు కట్టవలెను. 4) నాలుగు కాళ్ళలోను మేకులు కొట్టవలెను. 5) మేకకు కప్పిన పచ్చడమును నలుగురు ఋత్వికులు పంచుకొనవలెను. 6) దాని ఎముకలలో నొకటియు విరువరాదు. 7) మేకకు సోమరసము త్రాగించ వలెను. 8) దానిని వధించిన పిమ్మట ప్రాణప్రతిష్ట చేయ వలెను. 9) దాని మాంసమును భుజింపవలెను.

**క్రీస్తు :** 1) ఈయన పాపములేని దైవమానవుడు. 2) ఈయన తలకు ముండ్ల కిరీటమునబెట్టిరి. 3) ఈయన సిలువయను కొరత మ్రానిపై నంటగట్టిరి. 4) ఈన హస్తపాదములందు ఇనుప మేకులు కొట్టిరి. 5) క్రీస్తును సిలువ వేసినవారు ఆయన వస్త్రములు పంచుకొనిరి. 6) ఈయన ఎముకలలో నొకటియు విరువబడలేదు. 7) ఈనకు చిరకనిచ్చిరి. 8) ఈయన మృత్యుంజయుడై లేచెను. 9) క్రీస్తు లోకరక్షణార్ధమై-

తాను యజ్ఞముగా నర్పించుచున్న తన శరీర రక్తములను తన భక్తులు భుజించి పానించవలెననియు, అందుకు సూచనగా తన మరణమును తరచుగా జ్ఞాపకము చేసికొనుచు, రొట్టెను మరియు ద్రాక్షారసమును పుచ్చుకొనవలెననియు, తన మరణాత్పూర్వము తన భక్తుల కాజ్ఞాపించి యొక ఆచారమును నిర్ణయించెను. ఇప్పటికిని అట్లే జరుగుచున్నది.

ఇట్లు ఇశ్రాయేలు దేశములో వెలసిన దైవావతారమందే పాపాత్ముల రక్షణకై ప్రాయశ్చిత్తార్థ యాగము నెరవేర్చబడి యుండుటచే, నిదియే పాపాత్ములు ముక్తికై నమ్మవలసిన సత్యమైన విరాట్పురుషావతారమని స్పష్టమగుచున్నది. ఈ సత్యమును ఇంకను గ్రహించక ఐతరీయ బ్రాహ్మణ్యములో వ్రాయబడిన రీతి నేటికి స్మార్తులు మేకను బలిగనర్పించు చున్నారు. మరికొందరు పిండితో మేకనుజేసి అర్పించు చున్నారు. మహమ్మదీయులు యజ్ఞ కర్మను సూచించు 'బకరీదు'యను పండుగ నాచరించుచున్నారు. అట్లే యూదు లును ఆయా బలులర్పించుచున్నారు. అట్లే అయితే యజ్ఞ యాగములను గురించి సత్యవేదమందేమని వ్రాయబడి యున్నదో గమనింపుడు.

"యత ఏతాని ఛాయా స్వరూపాణి. కిస్తు సత్యమూర్తిః క్రీష్ణః అనగా ఇవి (బలులు) రాబోవువాటి ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తులో యున్నది. (కొలస్స 2 అ.17వ) లోకపాపములను మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల క్రీస్తే సుమా! (యోహాను 1:29).

వేదయములందు వ్రాయబడిన నరమేధ, అశ్వమేధ, అజామేధాది యజ్ఞములు క్రీస్తు సిలువమ్రానుపై నెరవేర్చిన మహాయాగమునే సూచించుచున్నవి.

యుగయుగముల తన రక్షణ సంకల్పమునుబట్టి జగద్రక్షణకై తనను తానే సమర్పించుకొనిన పరమాత్ముడు. తన ప్రవక్తకు దర్శనమునను గ్రహించినప్పుడు అతడిట్లు వచించెను. "తతో జగతః సృష్టి కాలాచ్చేదితస్సమేషవత్సః" (ప్రత్యక్షీకరణము 13:8).

అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల క్రీస్తు ఎప్పుడు సిలువవేయబడెను? లోకము పుట్టుటకు పూర్వమే. ఆయన లోకమందవతరించి యిప్పటికి 2000 సం॥లే గదా! అవును; కాని ఆయన లోకము పుట్టు టకు పూర్వమేయున్నవాడు. యోహాను 17:5-24వ. అప్పుడా యన చేసిన యజ్ఞమేది? అదియే ఋగ్వేద పురుష సూక్తమందు వివరింపబడిన మానస యజ్ఞము. కావుననే "యాగ మాచరణ సహాయమున ప్రపంచముద్భవించెను. ఆ శక్తి సహాయమున ప్రపంచము నిలిచినది. ప్రపంచము యొక్క గర్భమే యాగమ విధియని వేదము పల్కెను. ఋగ్వేదము ప్రధమ మండలము 164వ సూక్తములో ఒక వేదాంతి ఇట్లు చెప్పెను Through the outer cross I see the inner cross (unseen Cross) అనగా బాహ్య సిలువ ద్వారా నేను అంతరంగ సిలువను చూచితిని. అయితే కాలము సంపూర్ణమైనప్పుడే ఆయన లోకములో అవతరించి భూత, వర్తమాన, భవిష్యత్కాలములకు సరిపోగల ఒకేనొక మహాయజ్ఞము నెరవేర్చెను. (గలతీ. 4:4; హెబ్రీ. 9:26).

(సశేషం)

# ధవళ సింహాసనము

## యేసు రక్తమే జయం - ప్రభుయేసు రక్తమే జయం

**యెహోవా :** నీవు నియమింపబడిన దినమున పిల్లన గ్రోవులు వాయించువారు నీకు సిద్ధమైరి. అభిషేకము పొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి. అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతము మీద నీవుంటివి. నీవు నియమింపబడిన దినము మొదలుకొని "పాపము" నీయందు కనబడువరకు ప్రవర్తన విషయములో నీవు యదార్ధవంతుగా నుంటివి.

**లూసిఫర్ :** అయినను.. నేను పొందిన ప్రతిఫలమేమి? కేవలము భానిసత్వము తప్ప.

**యెహోవా :** నీకు కలిగిన బలీయమైన ఈర్ష్యచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని "పాపము" చేయుచూ వచ్చితిని.విశ్వాస ఘాతకుడవైతివి.. గనుక నీవిక అపవాది!! నీవు స్థానభ్రంశ నక్షత్రానివి. దేవుని పర్వతము మీద నీవుండకుండ నిన్ను అపవిత్ర పరచితిని ఆశ్రయముగానున్న కెరూబూ!!! నీ విస్తార దోషము చేత నీ పరిశుద్ధతను చెరుపుకొంటివి. కాలుచున్న రాళ్ళ మధ్యను నీవిక సంచరించవు. నిన్ను నాశనము చేసితిని. పొమ్ము ధూర్తుడా! అపవాదివై, సైతానువై, పొమ్ము.

**లూసిఫర్ :** ఇది ఎంతటి అన్యాయము! ఎంతటి అకృత్యము!! అభివృద్ధిని కాంక్షించుట నేరమా? స్వేచ్ఛను పొంద నాశించుట అపరాధమా? ఇది ద్రోహము!! కేవలము మహాద్రోహం.

**గబ్రియేలు :** స్నేహితులారా! దేవుడైన యెహోవా కరుణావాత్సల్య స్వరూపుడు, శాంతిమూర్తియు, అత్యంత కృపగలవాడైయుండి, తాను చేయనుద్దేశించిన 'కీడు' చేయక పశ్చాత్తాపపడును. గనుక పశ్చాత్తాపపడుడి. మీ హృదయములను మార్చుకొని ఆయన తట్టు తిరుగుడి. మిమ్ము క్షమించి ఆదరించగలడు.

**మిఖాయేలు :** యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము గలవాడు. విస్తారమైన దయాదాక్షిణ్య పూర్ణుడు. ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాతాపపడి మీ దేవుడైన యెహోవాకు తగిన నైవేద్యమును, పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రహించును. ఆయన దోషములను, పాపములను క్షమించును గాని, దోషులను నిర్దోషులుగా నెంచడు. తడవు సేయక తప్పు నొప్పుకొనుడి.

**లూసిఫర్ :** నేను చేసిన అపరాధమేమి? నేనొనరించిన ఘాతుకమేమి? బానిస బ్రతుకునుండి, విముక్తి, కోరుటయా? సమర్థుడనై యుండి అసమర్థునిగా పడి యుండువలెనా? ఏది నా నేరము?

**యెహోవా :** గర్వాధుండా! నీ సౌందర్యమును, నీ సామర్థ్యమును చూచుకొని, నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు, చూచుకొని, నీ జ్ఞానమును చెరుపుకొంటివి. అంధుడవై నిన్ను కలుగజేసిన వానిని మరచితివి. కావున... నేను నిన్ను బలమైన ఉరుములు, మెరుపులతో కొట్టెదను. నిన్ను తలక్రిందులుగా పాతాళ అగాధమున పడద్రోసెదను. నిన్ను హేళన కప్పగించెదను. నీలో అగ్ని పుట్టంచె దను. అది నిన్ను కాల్చి వేయును. నీవు బొత్తిగా నాశనమై, భీతికి కారణమౌదువు. అబద్ధములకు జనకుడవై, మోసకారివై బ్రతికెదవు. యుక్తిగల ఘటసర్పమై సంచరించెదవు.

**లూసిఫర్ :** చూచితిరా? దూతలారా! వింటిరా? భక్తాగ్రేసరులారా! ఈ ద్రోహము, ఈ కాఠిన్యము, ఈ నిరంకుశ ధోరణి? ఇంక ఎంతకాలము? ఇంకా ఎంతకాలము? స్వేచ్ఛ స్వాతంత్ర్యములు లేక బానిసలమై బ్రతుకుదామా? ఇది ఒక బ్రతుకేనా? దీనికి ఇక నిష్కృతి లేదా?

**బెలియల్ :** అవును. పరమదేవుడు దయార్ద్ర హృదయుడని ప్రతీతి. ఇంత నిర్ధాక్షిణ్యముగా పరము నుండి త్రోసిరాజేయుట ఎంత సమంజసము? ఎంతటి న్యాయయుక్తము?

**మ్యామన్ :** లూసిఫర్ ! తగిన సమయమాసన్నమైనది. యెహోవా మీద తిరుగుబాటు చెయ్యి. నా యొద్దనున్న సమస్త ధన, కనక, వస్తు వాహనములు నీకు ధారాదత్తం చేయుచున్నాను. మహా దేవునితో పోరు చెయ్యి. జయించితివా!... దివ్యలోకానికి అధిపతివి. ధవళ సింహాసనము నీ సొత్తు. ఓడిపోతివా... పాతాళ లోకమును దివ్యలోకము కన్నా మిన్నగా నిర్మాణము చేసి నిన్ను మహారాజుగా ప్రతిష్ఠిస్తాము.

**బీల్జబబ్ :** అవును... అవును ముమ్మాటికీ ఇది ద్రోహచర్యే. ఈ బానిసత్వ బ్రతుకు నిష్కృతి చేద్దాం. లూసిఫర్ వెంటయుండి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుదాం. అందుకై ఏ త్యాగమైనా

చేద్దాం. నూతన దేవుని నెలకొల్పుదాం.

**లూసిఫర్ :** అందుకే అందరూ కలసి తిరుగబాటు చేయండి. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ఊతమివ్వండి. ఈ నిరంకుశ పాలనకు చరమ గీతము పాడండి. నాతో చేరి నా చేతులు బలపరచండి. మిమ్మును బానిసలుగా కాక, ఏలికలుగా చేస్తాను. దివ్య లోకమున నూతనత్వమునకు నాంది పలుకుదాము.

**దూతలు :** లూసిఫర్ జిందాబాద్ లూసిఫర్ నాయకత్వం వర్ధిల్లాలి. దివ్యలోకపు నాయకత్వం లూసిఫర్‌దే జయము, జయము లూసిఫర్! (యుద్ధము సీను... ఉఱుములు, మెఱుపులు, హోరుగాలి మొ॥నవి)

**యెహోవా :** వెడలిపొండి.. దుష్టశక్తులారా! ముష్కరులారా! మధాంధులారా! కృతఘ్నులారా! హృదయములను, చెవులను దేవుని వాక్కునకు లోబరచనొల్లని వారలారా! మిమ్మును పరిశుద్ధ పర్వతం నుండి పాతాళమున నరకములో ఒక మూలను శాశ్వతంగా నందుండునట్లు పడద్రోసితిని. ఛేదింపబడని సంకెళ్ళతో బంధించి, గంధకముల అగ్ని జ్వాలలకు మిమ్మునప్పగించెద. ఉరుములు, మెరుపులతో కొట్టి, మీ అక్షయ రూపమును కాల్చి కమిలిపో జేసితిని. సురూపమైనను, సొగసైనను లేక మీరు అపహాస్యమునకు, హేళనకు గురియగుదురు. కానీ.. మీ అవిధేయత, అతిక్రమముల వలన కోల్పోయిన సంతోషానందాలను అనుభించుటకు.. నా స్వరూపమున, నా పోలికన, నా హస్తములతో నా వారసులను సృష్టిస్తాను. వారిని నా స్వాస్థ్యముగా, నా సొత్తుగా, నా సింహాసనంలో భాగ స్వాములుగా చేస్తాను. H

(సమాప్తం)

21వ పేజీ తరువాయి....

వాడును, శాంతమూర్తియు, అత్యంత కృపగలవాడునై యుండి తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాప పడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి. యోవే 2:13. హృదయంలో పాపాన్ని దాచుకోవడమే రోగం. కనుక మనం రోగగ్రస్తులం కాకుండా ఉండాలంటే పాపాన్ని మొదట తుడిచిపెట్టుకోవాలి. అది ఒక్క యేసురక్తమునకు మాత్రమే ఆ శక్తిగలదు. హృదయాన్ని చింపుకోవడమంటే మన పాపాన్ని దేవుని సన్నిధిలో ఒప్పుకొని వాటిని విడిచి పెట్టడమే. ఈ కార్యం చేయడం నీ చేతిలో ఉంది. నీవు ప్రార్థించేటప్పుడు పాపాన్ని గుర్తించే హృదయాన్ని ఇవ్వమని పరిశుద్ధాత్మను ప్రార్థించు. పరిశుద్ధాత్ముడు నీకు బయలు పరచినపుడు ఆయన సన్నిధిలో వాటిని ఒప్పుకొని విడిచిపెట్టాలి. అపుడు నీకు ఆరోగ్యము చేకూరుతుంది.

నేను నిమ్స్ హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఒంగోలుకు వచ్చిన తరువాత నాలోని మార్పును గమనించాను. ప్రేమ, సమాధానం, సంతోషం కలిగిన నూతన హృదయాన్ని దేవుడు నాకు అనుగ్రహించినాడు. ప్రార్థనా హృదయాన్ని దేవుడు నాకు అనుగ్రహించాడు. ఇందును బట్టి నా దేవున్ని నేను బహుగా స్తుతిస్తున్నాను. నేను దేవుని ఏర్పాటులో ఉన్నాను అనే గొప్ప రుజువును దేవుడు రూఢి పరచియున్నాడు. ఈ సాక్ష్యము చదువరులకు విశ్వాసమును పుట్టించి సాతానును ఎదిరించే ధైర్యమును హృదయములో కలుగజేయునుగాక. ఆమేన్. H

25వ పేజీ తరువాయి....

తెలిసింది అక్కగారి పేరు మా అమ్మ పేరు, మా నాయనమ్మ పేరు ఒక్కటేనని. అక్క వచ్చినప్పుడు 'నేను మొన్న నీకిచ్చిన అర్థనూటపదహార్లు తీసుకురా' అని చెప్పాడు. అక్క తీసుకొచ్చి నాకిచ్చింది. అవి 558 రూపాయలు. నాకెంతో సంతోషమేసింది. అవి దేవుడిచ్చి నవి. నేను అడుక్కున్నవి కాదు, నా కష్టార్జితం కాదు. నాకెంతో ఆత్మీయానందాన్ని కలిగించింది ఆ సంఘటన.

వంద రూపాయలతో నీకేం రాదు. దాన్ని విత్తు, ఇవ్వు అని దేవుడన్నాడు. నేను ఇవ్వడమే తీసుకోవడం అని నేనెరుగను. నేనే కాదు లోకంలో ఎవరూ ఎరుగరు. విశ్వాసులలో కూడ ఎవరూ ఎరుగరు. పిసినారితనాన్ని విత్తి దారిద్ర్యాన్ని కోస్తూ వుంటారు. యివ్వు అప్పుడు మీకివ్వబడు తుంది అనే మాటకు సరైన అర్థం అనాడే తెలిసింది. 100 రూపాయలు ఇస్లాం పేటలో విత్తాను, 558 రూపాయలు క్లాపేటలో కోశాను. ఏ బ్యాంకీ ఇంత వడ్డీ, ఇంత తొందరగా యివ్వలేదు. దేవునికి యివ్వండి, ఆయన ఆకాశపు వాకిళ్ళు విప్పడానికి రెడీగా వున్నాడు. నీ హృదయపు వాకిలి విప్పితే దేవుడు పరలోకపు వాకిలి తెరుస్తాడని గ్రహించాను. యివ్వండి మీకివ్వబడు తుందని చెప్పడం వేరు, చెయ్యడం వేరు. సారెపతులోని బీద విధవరాలు ముందుగా రొట్టె ఇవ్వడం, యేసుప్రభువు చెప్పిన బీదవిధవరాలు రెండు కాసులు వేయడం గురించి చెప్పొద్దు, మనం చేసి చూద్దాం. H



(సశేషం)

సాక్ష్యము

# అపోస్తులుడైన బి.వి ఎబినెజరు

రెండవ మహాప్రపంచ యుద్ధకాలమున బర్మా దేశము మీద జపాను దేశము వారు బాంబులతోను, మరఫిరంగుల తోను దాడి చేయుచున్న కాలములో భారతజాతి హిందూ సంతతియైన ఎబినెజరు తల్లిదండ్రులు ఇండియా దేశమునకు వలసవెళ్ళిరి. వారు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరిజిల్లా కాకినాడలో స్థిరనివాసమేర్పరచుకొనిరి.

కాకినాడలో వారు ఒక బాప్టిస్టుచర్చి ఆరాధనకు వెళ్ళుచూ 1945వ సం॥న వారి కుటుంబమంతయు రక్షింపబడిరి. వారు బాప్తిస్మము తీసికొనిన తరువాత వెంకటేష్ అనే పేరును ఎబినెజరుగా మార్చుకొనెను. 1948సంవత్సరమున ప్రిస్కిల్లా అను ఒక యువతిని వివాహమాడెను. ఆ వివాహ కార్య క్రమును Rev G.A. Gordon (Canadian Missionary) గారు నిర్వర్తించిరి.

ఫుట్‌బాల్ ఆటలో ఎంతో నేర్పరితనం కలిగి యుండు టను బట్టి బొంబాయిలో ఆయనకు 1953లో ఇన్‌డియన్ రైల్వేస్ (వెస్టర్న్ రైల్వే) నందు ఉద్యోగం దొరికినది. దీనికి ముందు అతను ఇండియన్ నేవిలో ఉండి లండన్ మరియు అనేకమైన ఐరోపాదేశములకు, అరబ్బుదేశములకును వెళ్ళెను. 1957సంవత్సరమున మద్రాసునందుగల ఇన్‌టెగ్రల్ కోచ్ ఫ్యాక్టరి నందు సూపర్‌వైజరుగా బదిలీ చేయబడినాడు.

బాప్తిస్మము తీసికున్నాడు అను పేరేగాని దానికి తగిన జీవితమునకు అతడు మారలేదు. కాగా అతని పాత స్వభావము కలిగిన వెంకటేష్‌వలె జీవిస్తూ ఉండెను. పాతస్వభావమును విడిచిపెట్టకుండా నిర్లక్ష్య స్వభావమును కలిగియే జీవించుచుండెను. తన జీవితమును గురించిన ఆలోచనయే అతనికి లేదు. అందునుబట్టి ఆయన ఒక గ్యాంగ్‌ను అనగా రౌడిపనులు చేసే గుంపుకు నాయకుడుగా ఉండేవాడు. పట్టణంలో ఎక్కడ హింసాత్మక చర్యలు జరిగినా దానిలో అతని ప్రమేయము ఉంటూ ఉంటుంది. అతడు పోలీసురికార్డులోకి ఎక్కిన వ్యక్తి గనుక ప్రతిదినము పోలీసు స్టేషనుకు వెళ్ళి హాజరు పలుకవలసిన అవసరత యేర్పడినది.

వివాహమైన పిదప తన భార్యను శారీరకంగాను మానసికంగాను హింసిస్తూ ఆమె పరిస్థితిని దుర్భరం చేసెను. అట్టి పరిస్థితిలో ఆమెకు ఏ దిక్కుతోచక తన బాధలు నివారణకు ప్రభువు పాదములను ఆశ్రయించినది. 'రక్షకుడవైన నాప్రభువా నీవే నాదీనస్థితిని గమనించి నన్ను కాపాడు'మని ప్రార్థించెను. యేసుప్రభువును రక్షకుడిగా అంగీకరించి బాప్తిస్మం తీసికొనెను. ప్రార్థించి, ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందుకొనెను. ఆ పిదప తన భర్త యొక్క రక్షణను గురించి ఆలోచించి ఆయన పాపముల నుండి విడిపించబడులాగున దేవునికి బ్రతిమాలి ప్రార్థించెను. ఆమె భర్త పేకాట ఆడుటకు అలవాటుపడిన వ్యక్తి. సాయంత్రం 4 గంటలకు డ్యూటి అయిపోయిన పిదప తన స్నేహితులతో కలిసి జూదమాడుటకు వెళ్ళి రాత్రి 2 లేక 3 గంటల దాకా ఆడి ఉదయానికి ఇంటికి వచ్చేవాడు. ఇంత రాత్రి దాకా ఎక్కడ ఉన్నారండీ అని అడిగితే ఆమెకు తన్నులు, చీవాట్లుతో హింసించేవాడు. ఆమె మాత్రం వీటన్నిటిని భరిస్తూ మౌనంగా దేవునికి మొఱ్ఱపెట్టుకొనేది. 'ప్రభువా, నీవే నాకు సహాయం చేయాలి. నాభర్తను మార్చాలి' అని ప్రతిదినము కన్నీటితో మొఱ్ఱపెట్టేది.

దేవుడు ఆమె ప్రార్ధనలు విన్నాడు. ఎబినెజరు మద్రాసులో ఐ.సి.ఎఫ్.(ఇన్‌టీగ్రల్ కోచ్ ఫ్యాక్టరి) నందు ఉద్యోగం పొందాడు. ఆత్మపూర్ణుడైన ఒక దైవసేవకుడు ఎస్.ఐ.ఎ.ఎ గ్రౌండ్స్ నందు సువార్త కూడికలు జరుపుచుండగా పాల్‌ఆసీర్ అనే దైవవర్తమానికుని ద్వారా విని యేసును రక్షకుడిగా అంగీకరించి బాప్తిస్మము తీసికున్నాడు. ఆ పిదప యు.ఎస్.ఎ నుండి వచ్చిన ప్రాఫెట్ బ్రహ్మం గారి ద్వారా అభిషేకం పొంది సువార్త పరిచర్యను మొదలు పెట్టినాడు.

పాల్ ఆశీర్‌గారి కూడికలకు అనేకమంది భక్తులు హాజరైరి. వారిలో అనేకమంది పరిశుద్ధాత్మ స్పర్శ మూలాన తమ జబ్బుల నుండి స్వస్థత, దయ్యముల నుండి విడుదల

పొందియుండిరి. దేవుని యొక్క బలమైన పరిశుద్ధాత్మ కార్యాలను అక్కడ అందరును చూడగలిగిరి. దేవుని నామము అత్యధికముగా మహిమరపచబడెను. తమ విశ్వాసము కొలది వారు విడుదల, స్వస్థత పొందుకొనగలిగిరి.

ఆ కూడికలు సహో. ఎబినెజరుగారి మీద చెరగని ముద్రవేసినవి. ఆయన పరిశుద్ధాత్మ స్పర్శను, అభిషేకమును పొంది తన పరిచయస్తులు, తన కుటుంబ సభ్యులు ఎవ్వరును నమ్మలేని విధంగా తన జీవితమును ప్రభువుకు అంకితం చేశాడు. ఆ రోజు 27వ తేది జూన్ నెల 1961వ సంవత్సరం. తన పాత జీవితములో తాను చేసిన పాపములను ఒప్పుకొని విడిచిపెట్టి ఇప్పుడు అపొస్తలుడైన సహో. బి.వి. ఎబినెజరుగా మార్పు పొందిరి. 2 కొరిం.7:10,11 ప్రకారం దేవుని చిత్తానుసారమైన దుఃఖము మరణమును కలుగజేయును. దీనినిబట్టి అతడు మరలా ఆషీర్‌లావరి ద్వారా క్రీస్తు నామమున బాప్తిస్మము పొంది అ.కా.2:38 ద్వారా తన పాపములకు విమోచనము పొందెను. 1వ తేది జూలై 1961లో అ.కా.2:4 ప్రకారం మద్రాసు కూటములలో అ.పొ.పాల్‌గారు తన ప్రత్యేక ప్రార్దనా కూడికల ద్వారా 200 మందికి భాషలనే వరముతో కూడిన పరిశద్ధాత్మను పొందు కొనిరి. ఆ దినము నుండి ఆయన తన చెడు అలవాట్లన్నిటిని మానుకొని నూతన వ్యక్తిగా మార్చబడెను. 2 కొరిం. 5:17 ప్రకారం బ్రదర్ ఎబినెజరుగారి జీవితం మారిపోయినది. ఆయన అంతరంగ పురుషుడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందినాడు. కావున ఆయన చెడు అలవాట్ల మీద జయమును సంపాదించగలిగినాడు.

ఇది మనకు తెలియజేస్తుంది ఏమనంటే దీనికి పూర్వం ఆయన అనేకమైన దురాత్మలచేత పట్టబడి యున్నాడు. అవేమనగా త్రాగుడు, పోట్లాడు, దొంగతనము, నిందించుట, అబద్దములాడు, చెడు సినిమాలు చూసి ఆనందించు, చెడుపుస్తకాలు చదివి ఆనందించులాంటి ఆత్మలు. ఈ విధంగా ఆయన జీవితమును నష్టపరచే అపవిత్రాత్మలు అన్నీ విడిచి పెట్టినవి. యేసునామమును ధరించిన వ్యక్తిగా ఇప్పుడు పరిశుద్ధాత్ముడు తన హృదయంలో నివసించుచున్నాడు గనుక అన్ని అపవిత్రాత్మ నుండి విడుదల పొందియున్నాడు.

ఈ విధంగా ఆయన జీవితంలో అనగా బి.వి. ఎబినెజరు జీవితంలో అద్భుత కార్యములు జరిగి ఈ సాక్ష్యమును చదివిన వారు, వినిన వారందరును దీవించ బడడానికి దేవుడు ఎబినెజరుగారిని ఈ విధముగా వాడు కుంటున్నారు ఈ విధమైన దేవుని వరమును కలిగిన ఈ దైవజనుని దేవుడు అద్భుతముగా ఈ రోజు వరకు అద్భుతమైన సువార్తికునిగా వాడుకుంటున్నాడు.

బ్రదర్ ఎబినెజరు జీవితంలో జరిగిన ఈ గొప్ప మార్పును గమనించిన ఆయన స్నేహితులు ఆయనను గురించి వ్యంగ్య ధోరణిలో –ఈయన ఈ విధమైన జీవితాన్ని ఎంతకాలం జీవిస్తాడో చూస్తాముగా అంటుంటారు. ఒకరోజు స్నేహితులందరు అనుకొని ఎబినెజరును బలవంతముగా ఒక సారాషాపుకు తీసికొని వెళ్ళి అందరును కలసి నోరుతెరచి బ్రాందీని నోటిలో పోశారు. ఆయనలో వున్న పరిశుద్ధాత్మ దేవుడే సహాయం చేసి దానిని మ్రింగివేయకుండా బయటకు ఊసేసేటట్లుగా సహాయం చేశాడు. స్నేహితులందరు ఆశ్చర్య పడినారు. బ్రదర్ ఎబినెజరులో నివసిస్తున్న పరిశుద్ధాత్మ దేవుడు ప్రతిదినము ఆయన తన బైబిలును చదువుటకును ఎక్కువగా దేవుని స్తుతించుచూ ప్రార్థించుటకును నడిపించు చుండెను. ఆయన తండ్రియైన దేవునికి కుమారుడైన యేసుక్రీస్తు సహ వాసంలో ఎక్కువగా స్తుతించుచు ప్రార్థించుచుండెను. మరియు బైబిలులోని మర్మములను తెలిసికొనుచుండెను (సశేషం)



**22-01-08న జరిగిన శ్రీమతి కొడవటికంటి హన్నమ్మగారి**

**25వ జ్ఞాపకార్ధ స్తుతి కూటమునకు**

**విచ్చేసిన పాఠకులందరికీ**

**మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.**

# మదర్ థెరిస్సా

మదర్ థెరిస్సా జీవితంలో యేసుప్రభువు ప్రణాళిక ఏమైయున్నదో పరిశీద్దాం. మదర్ థెరిస్సా మాటల్లో "I am a pencil in God's hand. God writes through us, and however imperfect we may be, he writes beautifully" ప్రతి మానవుని పట్ల దేవునికున్న మహోన్నతమైన ప్రణాళిక ఎంతో గొప్పది మరియు మన ఊహకందనిది. జగత్తు పునాది వేయబడక మునుపే దేవుని ప్రేమచేత మనలను క్రీస్తులో ఏర్పరచుకొనెను. తల్లి గర్భము నుండి బయలు పడకమునుపే మదర్ థెరిస్సాను ప్రతిష్ఠించి గొప్ప సేవకు రాలుగా యేసుప్రభువు ప్రేమను లోకములో వ్యాప్తి చేయు మంచి సాధనంగా నియమించెను.

మదర్ థెరిస్సా యుగొస్లావియాలోని స్కోపియె అనే ఊరిలో ఆగష్టు 26, 1910న జన్మించినది. మదర్ థెరిస్సా అసలు పేరు ఆగ్నెస్ గోన్షా బోయావు (Agnes Gonxha Bojaxhin). ఆగ్నెస్ తండ్రి నికోలస్ బొయావు. ఆయన ఇటలీ దేశస్థుడైన మోర్టన్‌తో కలసి వ్యాపారం చేసేవాడు. ఈజిప్టు, ఇటలీల నుండి ఆహార పదార్ధములు, బట్టలు, లెదర్‌గూడ్స్ అమ్మడం, కొనడం చేసేవారు. నికోలస్ దయార్ధ హృదయుడు. ఆయన తన స్నేహితులందరిలో ప్రముఖుడు. ఆయన ఇల్లు ఎప్పుడూ అతిధులతో కళకళలాడుతూ వుండేది. ఆగ్నెస్ తల్లి ద్రాణాఫిలి బెర్నాయ్. కఠినమైన క్రమశిక్షణాపరురాలు మరియు అమిత ప్రేమామయురాలు. ఆగ్నెస్ అక్క అగాతా. 8 సం॥లు పెద్దది. అన్న లాజర్, 3 సం॥లు పెద్దవాడు. వీరందరూ ఒక గొప్ప విలాసవంతమైన ఇంటిలో నివసించేవారు. ఆగ్నెస్ కుటుంబం క్రైస్తవ మతంలోని కథోలిక్ సంఘానికి చెందినవారు.

ఈ లోకంలో ఎవరైనా సరే ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చదిద్దబడాలంటే అందుకు అనువైన పరిస్థితులు మూడు. మొదటిది తల్లి పెంపకం, రెండవది తండ్రి మాదిరి, మూడవది ఉపాధ్యాయ ఉద్బోధ. ఈ మూడు ఎవరి జీవితంలో సమపాళ్ళలో సమ్మేళనమవుతాయో వాని వ్యక్తిత్వం ఉన్నత శిఖరాలను చేరుకుని తనకు మాత్రమే కాక తానున్న సమాజానికి ప్రయోజనకరమవుతుంది. ఆగ్నెస్ తల్లి మతనిష్ఠ కలిగిన క్రైస్తవురాలు. పిల్లలకు ప్రతిరోజు బైబిలు వాక్యాలు చెప్పి ప్రార్ధనలో నడిపించేది. క్రమశిక్షణ బోధించేవారు. ఆమె ఎక్కువ సమయం పేదలకు సేవ చేయుటలో గడిపేది. ఆమె క్రమం తప్పకుండా పేదలను దర్శించి వారికి ఆహారము, డబ్బు సహాయం చేస్తుండేవారు. ఈ సమయాల్లో ఆగ్నెస్ తల్లితో వెళ్తుండేది. చిన్నతనం నుండే పేదలపట్ల ఆమెకు ప్రేమ వుండేది. మదర్ థెరిస్సా తన బాల్యములో తల్లి దగ్గర నేర్చుకున్న విషయాలను చెబుతూ, వారికి దేవుని ప్రేమించటం, పొరుగువారిని ప్రేమించడం అనే విషయాలు తమ తల్లివద్ద నేర్చుకున్నట్లు చెప్పారు. ఆగ్నెస్ వినయ విధేయతలలో, పరిశుభ్రతను పాటిస్తూ ఇతరులకు సహాయకారిగా వుండేది. తల్లితోపాటు చర్చికి వెళ్లి ఇద్దరు కలసి ప్రార్ధన చేస్తుండేవారు. ఆగ్నెస్ తండ్రి వ్యాపారరిత్యా దూరప్రాంతాలకు వెళ్లి వస్తుండే వాడు. తల్లిదండ్రులిరువురు ఒకరినొకరు బహుగా ప్రేమతో నుండెడివారు. బిడ్డలను అమితంగా ప్రేమించేవారు. చిన్న కుమార్తె అయిన ఆగ్నెస్ అనారోగ్యంగా, సన్నగా ఉండటం తండ్రిని బాధించేది. ముగ్గురు పిల్లలకు ఆ తండ్రి చెప్పేదేమంటే మీరు బయట ప్రపంచంలో తిరిగేటప్పుడు మీరు ఎవరిపిల్లలో మరిచిపోవద్దు. మన కుటుంబ గౌరవాన్ని భంగపరచేలా ఉండకూడదని బోధించేవాడు. ఇలాంటి వాతావరణంలో ఆగ్నెస్ పెరిగింది. ఆగ్నెస్ 8 సం॥రాల వయసులో హఠాత్తుగా తండ్రి మరణావస్థలో వుండగా ఆగ్నెస్ తల్లి ఆగ్నెస్‌ని తొందరగావెళ్లి ఫాదర్‌ని పిలుచుకురమ్మని పంపింది. ఆ చిన్నప్రాయంలో ఆగ్నెస్ చర్చి వరకు పరుగుతీసింది. అక్కడ ఫాదర్ లేడు. త్వరలో రైల్వేస్టేషన్‌లో దిగుతారని తెలుసుకుని అక్కడకు పరుగెత్తింది. అక్కడ చర్చి ఫాదర్‌గారు కనిపించలేదు గాని, వేరే ఫాదర్ కలిపిస్తే ఏ మాత్రం సంశయించకుండా ఆయన్ని ప్రాధేయపడి చనిపోతున్న తన తండ్రి వద్దకు తీసు కొచ్చింది. కీర్తన 51వ అధ్యాయం చదివి, ప్రార్ధన చేసిన తరువాత నికోలస్ బొయావు చనిపోయాడు. అప్పుడు ఆయనకు 45వ సం॥ల వయస్సు. ఆ రోజు పట్టణంలోని

దుకాణాలన్నీ మూసి వేసి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆయన అంత్యక్రియలు జరిగించారు. ఆయన గురించి తన తల్లి, మరెందరో మంచి విషయాలు చెబుతుంటే ఆగ్నెస్ హృదయంలో తన తండ్రి యింత మంచివాడని హృదయంలో సంతోషించేది. తండ్రితో ఉన్నవారు, తల్లి బంధువులు ఆ కుటుంబాన్ని మోసపరచి వారికేమీలేనివారిని చేశారు. ఆ పరిస్థితుల్లో ఆగ్నెస్ తల్లి ఏమాత్రం అధైర్య పడకుండా దేవునిపై భారముంచి ముగ్గురు పిల్లల్ని సంరక్షించే బాధ్యతను స్వీకరించారు. బట్టలు, తివాచీల వ్యాపారాన్ని మొదలుపెట్టి ముందుకు సాగిపోతూ తన ముగ్గురు పిల్లలకు ఏ లోటూ కలుగకుండా పెంచింది. ఆగ్నెస్ తండ్రి చనిపోయిన తరువాత అక్కచెల్లెంద్రు ఎక్కువగా చర్చిలో గడుపుతూ చర్చి కార్యక్రమాల్లో ఉండేవారు. ఆగ్నెస్ 12 సం11ల వయసులో తాను మఠకన్యగా వుండి తన జీవితాన్ని దేవునిసేవకు అంకితం చేయాలనే ఆశను వెలిబుచ్చినప్పుడు తల్లి అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే చిన్నతనం కదా అనుకుంది. యేసుక్రీస్తు సలిపిన సిలువయాగంలోకి సాత్వికం, సేవ, సమత, సుహృద్భావం ఆగ్నెస్‌కు ఎంతో ఇష్టమైన ప్రతిబింబాలు. వాటితోనే తన జీవిత భవిష్యత్తుకు పునాదులు వేసుకుంది.

ఆగ్నెస్ 14 సం11ల వయసులో చర్చి ప్రీస్ట్‌గా వున్న ఫాదర్ జద్రియా స్థానంలో మరో జసూట్ ఫాదర్ జంబ్రకోవిచ్ క్రొత్తగా ప్రీస్ట్‌గా చేరినారు. క్రొత్తగా వచ్చినవారు కొన్ని క్రొత్త విషయాలు అమలుచేయటం పరిపాటి. బాలురకు, బాలికలకు అనేకమైన కార్యక్రమాలు మొదలుపెట్టారు. బాలికలకు సొడాలిటి అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఫాదర్ జంబ్రికోవిచ్ బాలికలతో సెయింట్ ఇగ్నిషియస్ లయోలగారు స్థాపించిన "సొసైటీ ఆఫ్ జీసస్" గురించి, వారి సేవా కార్యక్రమాలను గూర్చి బోధించారు. సెయింట్ ఇగ్నిషియస్ లయోలగారి కాలంలోనే మరోక జసూట్ ఫాదరైన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ జేవియర్‌గారు ఇండియాలో చేసిన సేవ ఆగ్నెస్‌ను ఎంతో ఉత్తేజపరచింది. సెయింట్ ఇగ్నిషియల్ లయోలగారి మాటల్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సొడాలిటిలో వున్న బాలికలకు చెప్పారు. "ఇంతవరకు క్రీస్తు కొరకు ఏమి చేశాను? ఇప్పుడు క్రీస్తు కొరకు ఏమి చేస్తున్నాను? ఇకముందు క్రీస్తు కొరకు ఏమి చేయాలనుకుంటున్నాను?" ఈ మాటల్ని ఆగ్నెస్ తన జీవితమంతా హృదయంలో పదిలపరచుకొని, గుర్తుచేసు కుంటూ ఆవిధంగా చేసేవారు. ఫాదర్ జంబ్రకోవిచ్ గారికి మిషనరీ సేవ అంటే ఎంతో ఇష్టం. ఆయన ద్వారానే ఆగ్నెస్ హృదయంలో సేవా విత్తనాలు నాటబడ్డాయి.

ఆ రోజుల్లో యుగొస్లోవియా దేశానికి చెందిన జెసూట్ మిషనరీలు బెంగాల్, గంగా డెల్టా ప్రాంతాలలో సేవచేస్తూ ఉండేవారు. వారిలో అంథోని అనే మిషనరీ డార్జిలింగ్ ప్రాంతమందు సెయింట్ మేరి వేదాంత కళాశాలలో విద్య నభ్యసించేవారు. ఇండియాలో జరిగే సేవ గురించి తరచుగా యుగొస్లావియా మిషనరీలకు, మిషనరీ సంస్థలకు ఉత్తరాలు వ్రాస్తూ వుండేవారు. బెంగాలులో జరిగే సేవా వివరాలను అందించే ఆ లేఖల్ని ఆగ్నెస్ అత్యంత ఆసక్తితో చదివేది. ఆ లేఖల ద్వారా జెస్యూట్ మిషనరీలు చేస్తున్న స్వచ్ఛంధ సేవలోని విశిష్టతను ఆకలింపు చేసుకుంది. ఒక్కొక్క లేఖ ఒక్కొక్క పాఠాన్ని నేర్పింది. భారతదేశాన్ని సందర్శించి, సేవ చేయాలని మనసులో నిర్ణయించుకుంది. ఒకరోజు జెస్యూట్ మిషనరీ ఇండియా నుండి వచ్చి ఆగ్నెస్ వెళ్ళే చర్చిలో అక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించినపుడు ఆమె ఎంతో సంతోషించింది. మిషనరీలు చేస్తున్న సేవ వివరాల్ని అడిగి తెలుసుకుంది. ఆ సమయంలో తన తల్లితో తన నిర్ణయాన్ని చెప్పినప్పుడు తన తల్లి ప్రోత్సహిస్తూ ఈ విధంగా చెప్పింది. "నీవు ఏమైనా మొదలు పెడితే, హృదయ పూర్వకంగా మొదలుపెట్టాలి. లేకుంటే అసలు మొదలు పెట్టవద్దు. నా ఆశీస్సులు ఎప్పుడూ నీకుంటాయి. కాని ఎప్పుడూ దేవుని సేవ కొరకు ప్రాకులాడుతూ, యేసుక్రీస్తు ప్రభువు కొరకే జీవించాలి". అప్పుడు ఆగ్నెస్ చర్చి ప్రీస్ట్‌గారిని అడిగింది "నేను దేవుని పిలుపును ఎలా తెలుసుకోగలను? ఆయన పిలుపు ఏమైయున్నదో తెలుసుకొనుట ఎట్లు?"అని. అప్పుడా ప్రీస్ట్‌గారు ఏమన్నారంటే "నీ మనసులోని సంతోషము నీవు ఒక సిస్టర్‌గా సేవకు సమర్పించుకొని దేవునికి, ప్రజలకు సేవ చేయటానికి సంతోషపడితే అదే దేవుని పిలుపు అను కోవాలి. నీ అంతర్గతంలో ఉప్పొంగుతున్న సంతోషమే దేవుడు నిన్ను నడిపించే దిక్సూచిగా అనుకోవాలి, కష్టాలపాలు చేసినా అదే నిజమైన పిలుపు అనుకోవాలి" అని చెప్పారు.

(సశేషం)

పెద్ద కథ

29

# విశ్వాసంలో ఓ మెట్టు

సామ్యేలు డాక్టరు హుస్సేనయ్యగారి క్రింద పనిచేయక పోయినా, అవసరమైనప్పుడు ఆయనే సామ్యేలు యొక్క అవసరాలు అడిగి డబ్బులు ఇస్తుండేవాడు. ఉద్యోగంలో చేరిన నాటనుండి సామ్యేలును సహోదరునిగా ప్రేమించాడు.

కుటుంబంతో సహా కనిగిరిలో కాపురం వున్న తరువాత ఒకసారి హుస్సేనయ్యగారింటికి బెస్తవారిపేట వెళ్లాడు. డాక్టరుగారు ఇంట్లో లేరు. పిల్లలకు, అమ్మగార్కి సెలవు చెప్పి బయటకు వస్తుంటే డాక్టరుగారి తల్లి చాటుగా ఉండి 'ఒరే సామ్యేలు ఇటురా!' అని సైగచేసింది. సామ్యేలు ప్రక్కకి వచ్చాడు. అమ్మ దగ్గరగా వచ్చి సామ్యేలు కుడిచేతిని, భజము దగ్గర నుండి అరచేతి వరకు తడిమి తనచేతిలో దాచి వుంచిన ఐదు రూపాయల కాయితం సామ్యేలు చేతిలో ఉంచి 'జాగ్రత్త నాయనా!' అంది. మరుగుపడిన మాతృత్వం, మరిచి పోయిన మమతలన్నీ ఆ తల్లి కళ్ళలో కనిపించాయి.

కనిగిరి తన పూర్వీకుల పురాతన నివాసము. అక్కడ నుండి వలస వచ్చిన వారే నేడు ఒంగోలులో నివశించే క్రైస్తవ మత స్థాపకులు. కంభం పరాయిదేశంలాగా అనిపించేది. కాని కనిగిరి స్వస్థలంగా తోచింది సామ్యేలుకు. ఇంతవరకు తను ఉద్యోగం చేసింది ఒక వ్యక్తి డా॥ హుస్సేనయ్యగారి డ్రైవరుగా. ఇక ఏ ఉద్యోగస్తునికి సామ్యేలుతో సంబంధం వుండదు. కనిగిరిలో నలుగురు డాక్టర్లతోనూ, హాస్పిటల్లో తన కంటే ఎక్కువ కేడర్లో వున్న ఉద్యోగులతోను సంబంధం కలిగి వుండాలి.

1983 సెప్టెంబరు 9వ తేది ఉదయం 9 గంటలకు హాస్పిటల్‌కు వెళ్లి ఉద్యోగంలో చేరి బయటకు వస్తుంటే ఒక నర్సు సామ్యేలును చూచి గబగబ దగ్గరకు వచ్చి, 'పుష్పాంజలి అక్క పిల్లలు ఎలా వున్నారు?' అని అడిగింది. 'బాగున్నారు' అని చెప్పాడు. ఆమెను ఎప్పుడూ చూసిన జ్ఞాపకం లేదు. ఈమె కనిగిరిలో వుంటే ఒంగోలులో ఉద్యోగం చేసిన పుష్పకి ఎలా తెలుసు. ఆమె పలకరింపులో వున్న ఆత్మీయత వర్ణించలేనిది. పుష్పని ఇంతగా ప్రేమించిన ఈమెను తను ఎప్పుడూ చూసి వుండలేదు.

సామ్యేలు చిన్న తాత కొడుకు దేవదానం కనిగిరి హాస్పిటల్లో పని చేస్తున్నాడు. వాని దగ్గరకు వెళ్లి 'దేవదానం, ఇప్పుడు నన్ను పలకరించిన నర్సు పేరేంటి?' అన్నాడు. 'రాజకుమారి, మన చుట్టము' అని చెప్పాడు దేవదానం. చుట్టం అయితే తను అంతకు ముందు ఎన్నడూ చూచి వుండని ఆమె పుష్పకు ప్రియమైనది. 'అమ్మాయి, పుష్ప నీకెలా తెలుసు?' అని అడిగి వుంటే ఎంత మర్యాదగా వుండేది. అంతేకాదు ఆమె పలకరింపులో తను కూడ ఆమెకు బాగా పరిచమైనట్లుగా కనబడుతుంది. మూడు రోజులు రాజకుమారి గురించే ఆలోచించి తల వేడెక్కింది. చివరికి తెగించి 'అమ్మాయ్, పుష్ప నీకు తెలుసా?' అని అడిగాడు సామ్యేలు. 'అక్క చనిపోయినప్పుడు డ్యూటీలో వుంది నేనే కదా!' అంది. అప్పుడు తెలిసింది అప్పుడు చూసిన రాజకుమారి సన్నగా, పదో తరగతి పిల్లలా చిన్నగా వుండేది. ఇప్పుడు లావుగా పెద్దదానిలో కనిపిస్తుంది. కనిగిరి హాస్పిటల్లో ఒక ఆత్మబంధువు దొరికినందుకు సంతోషించాడు సామ్యేలు.

1957లో హైస్కూలు విద్య ఎస్సెస్సెల్సీ పాసైనప్పుడు ఎలాంటి ఉద్యోగమైనా వెంటనే దొరికేది. కాని తన తండ్రి తనను ఉద్యోగం చేయడానికి సమ్మతించలేదు. మేమే ఉద్యోగాలు మాని దేవుని సేవ చేస్తుంటే మమ్ములను బ్రతికించటానికి నువ్వు ఉద్యోగం చేస్తావా? మమ్ములను పోషించే వాడు దేవుడు. ఆయన సేవకి నిన్ను సమర్పించుకున్నాం. కనుక నువ్వు బి.ఎ. వరకు చదివి దేవుని సేవ చేయాలి. దేవునికి సమర్పించేది శ్రేష్టమైనదై వుండాలనే, నిన్ను ఉన్నత చదువులు చదివించి ఆయనకు అప్పగిస్తాను అనేవాడు సామ్యేలు తండ్రి కృపాదానం. రెండు మూడు సంవత్సరాలు కడుపునిండా అన్నం తినకుండా కుటుంబమంతా జీవిస్తున్నారు. ఇకనైనా దానికి స్వస్తిచెప్పాలనుకున్న సామ్యేలు ఆలోచనకు బ్రేక్ పడింది. తండ్రికి ఎదురు తిరిగి ఆయనతో వాదించేవాడు. కాని ఆయనను గెలవలేక పోయేవాడు. నువ్వు బి.ఎ. చదవాలి, చదవాలి అని చెప్పేవాడు. సామ్యేలు బి.ఎ. చదివాడు. కడుపునిండా అన్నం తినకుండానే కాలేజీకి వెళ్ళేవాడు. మనం తిన్నామో లేదో ఎవరికి తెలుసు? కాలేజీకి వెళ్ళాలంటే ఒకటిన్నర మైలు నడవాలి. దారిలో ప్రాణస్నేహితుడైన సుబ్బారెడ్డికోసం వాళ్ళింటికి వెళ్తే, సుబ్బారెడ్డి లోపలికి వెళ్లి అన్నం తిని వస్తానని వెళ్లి, లోపల వాళ్ళమ్మ అన్నం వడ్డిస్తుంటే, బయట పరగడుపుతో తన కోసం వేచియున్న సామ్యేలు ఆకలితో నకనకలాడుతున్నడన్న విషయం సుబ్బారెడ్డికి తెలియదు కదా! అయినా ఇది ఒకరోజు జరిగింది కాదు. ప్రతిరోజూ ఇది మామూలే.

బి.ఎ. చదివినంత కాలం ఒక్క నోటుపుస్తకం కూడ కొనకుండా ఒక చిన్న ఫైలులో కొన్ని తెల్లకాగితాలతో కాలేజీకి వచ్చే సామ్యేలును చూచి వీడికి ఎంత స్టైలు, ఒక ఫైలుతో

కాలేజీకి వస్తున్నాడు అని స్నేహితులు తలచారే కాని, ఖరీదైన బట్టలు కాకపోయినా తన పెద్దనాయన కుమారులు ఇచ్చిన పొడవైన చొక్కాలు, బయటకు కనబడకుండా ఫాంటులోపల వేసుకొని (టక్ చేసుకొని) లెక్చరర్‌లాగా కాలేజికి వస్తున్న సామ్యేలును చూసి చాలా పొగరుబోతు రౌడి అని భావించే వారని కాలేజీ చదువు ముగిసిన తర్వాత సామ్యేలుకు తెలిసింది.

సామ్యేలు క్రైస్తవుడని, నిమ్నజాతి వాడని, అయితే తలపొగరు వాడని భావించిన ఒక లెక్చరర్ 'ఫైనలియర్ పరీక్షలలో నేనే నీకు మార్కులు వేసేది, నువ్వు పాస్ కావు' అన్నాడు. అలాగే ఒక్క మార్కు తక్కువ వేసి ఫెయిల్ చేశాడు. మార్కుల లిస్టు తీసికొని సత్యన్నారాయణ లెక్చరర్‌గారి ఇంటికి వెళ్ళాడు సామ్యేలు. '120 మార్కులకి నేను పాసవుతాను, కాని నేనే నిన్ను ఫెయిల్ చేశానన్న నిరూపణకోసం 119 మార్కులు వేశావు. అయినా అక్టోబరులో నేను పరీక్ష వ్రాస్తాను. నీకు చేతైతే నన్ను ఫెయిల్ చెయ్యి' అని చెప్పి వచ్చేశాడు సామ్యేలు. అక్టోబర్‌లో పరీక్ష వ్రాసి పాసయ్యాడు. కాలేజీ స్థాపించిన తర్వాత డిగ్రీ తీసుకున్న మొదటి బ్యాచ్ పదముగ్గురిలో ఒకనిగా విశాఖ పట్నంలో తీయబడిన ఫోటో నేటికిని శర్మా కళాశాలలో పెద్ద సైజులో ప్రిన్సిపాల్‌గారు కూర్చునే కుర్చీ ఎదురుగా పెట్టబడి నేటికినీ అలానే వుంది.

కులగజ్జి కాలేజి నడిపే వారిలో వుంటుంది కానీ, విద్యార్థులలో వుండదు. ముప్పై సంవత్సరాలు దాటిన తర్వాతనే మనుష్యులలో – అంటే విదేశాలలో జాతి 'రంగు' గజ్జి, ఈ దేశంలో కులగజ్జి ప్రారంభమవుతుంది. ఆ వ్యాధి వయస్సుతోపాటు ఫలించి ఒళ్ళంతా పాకుతుంది. కాలేజి పెద్దలకు సామ్యేలు కులం మాటిమాటికీ గుర్తుకొచ్చేది. వారి కులస్థులైన విద్యార్థులందరూ సామ్యేలును అమితంగా ప్రేమించి స్నేహించడం వారు అస్సలు ఓర్చుకోలేకపోయారు. అయినా ఏం చేయలేక పోయారు. వక్తృత్వ పోటీలోకాని, సాంస్కృతిక కార్యక్రమాల్లోకాని, నాటక పోటీలలో కాని సామ్యేలు ముందుండేవాడు.

అలా ఎంతో కష్టపడి డిగ్రీ సంపాదించాడు. ఆ డిగ్రీ నేడు ఎంతో ఉపయోగపడింది. ఆనాడు తండ్రి దేవుని సేవకునికి డిగ్రీ వుండాలని పట్టుబడితే, దేవుని సేవ సంగతి ఎలావున్నా, డాక్టరుగారి వాకిలి గేటు దగ్గర ఫ్యూన్ పని నుండి తప్పించినిది. అయినా డాక్టరు రామసుబ్బారెడ్డిగారు దైవచింతన కలిగిన వాడైనందున సామ్యేలును కనీసం ఆఫీసులో కూడ పనిచేయించే వాడు కాడు. రోజూ ఉదయాన్నే అటెండెన్సు రిజిష్టరులో సంతకం మాత్రం తప్పని సరిగా చెయ్యి అని చెప్పేవాడు.

రోజంతా ఏం చెయ్యాలి? ఎలా పొద్దు పోతుంది? అంతుకని ఇంగ్లీషు పేపరు తెప్పించేవాడు సామ్యేలు. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా, ది ఫ్రంట్‌లైన్, రీడర్స్ డైజెస్ట్ లాంటి పుస్తకాలు ప్రతి నెలా తెప్పించి చదివేవాడు. ఇంకా ఎంతో సమయం వృధా అయ్యేది. అందుకని ఎం.ఏ. చదవటానికి విశాఖపట్నం ఉత్తరం వ్రాసి దూరవిద్య సిలబస్ తెప్పించి లైబ్రరీలో కూర్చుని చదువుకునేవాడు. లైబ్రరీ కూడ హాస్పిటల్‌కి దగ్గరగా వుండటం సామ్యేలు అదృష్టం.

కంభం నుండి కనిగిరి ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అమెరికాలోని లిడియాముండీస్ అమ్మకి ఉత్తరం వ్రాస్తూ కంభం అని వ్రాసే బదులు కనిగిరి అడ్రసు మారింది అని వ్రాశాడు. 1972లో అమెరికా నుండి తిరిగి వచ్చినప్పటి నుండి పది సంవత్సరాలలో ఆమె ఎన్నోసార్లు బట్టలు పంపించింది. వద్దన్నా పంపించేది. అ బట్టలు క్రొత్తవి. అవి అమ్ముకొని నీకు కావలసినవి కొనుక్కో అని వ్రాసేది. నా దగ్గర గుడ్డలు తీసుకున్న వారందరూ డబ్బులు ఎగవేస్తారు అని వ్రాసినా పంపేది. కాని కనిగిరి వచ్చిన తర్వాత ఆమె వ్రాసిన మొదటి ఉత్తరంలో 25 డాలర్ల చెక్కు పెట్టి, కుటుంబమంతా ఒకచోట నుండి మరోచోటికి మారటం ఎంతో ఖర్చు, కనుక నీకు ఈ డబ్బు పంపుతున్నాను. ఇకనుండి ప్రతి నెలా నీకు 25 డాలర్లు పంపిస్తాను అని వ్రాసింది.

అసలు ఎవరీమె? తల్లిదండ్రులు కానీ, ధనవంతులైన అక్కచెల్లెండ్రుకాని, అన్నదమ్ములుకానీ ఎన్నడూ నా గురించి ఆలోచించలేదు. ప్రాణ స్నేహితులనుకొన్నవారు, ఒకప్పుడు సామ్యేలు కలిమిలో సర్వహక్కులూ అనుభవించిన స్నేహితులు నేటి సామ్యేలు (డ్రైవరు) స్థితి చూసి కొందరు హేళనగా నవ్వుకుంటే, కొందరు అలానే జరగాలి అని అక్కసు తీర్చుకుంటే, మరి కొందరు  నా దగ్గరవుంది వాడు లాక్కుంటాడేమోనని స్నేహాన్ని చించేసి పారిపోయినవారు. కాని ఈమె ఎవరు? అమెరికా దేశమంతా కాలిఫోర్నియా నుండి న్యూయార్క్ వరకు తిరగి చూచిన సామ్యేలుకు ఆ దేశమంతటిలో బీద ఆమె. నిజమైన బీదరికం ఆమె ఇంట్లో చూశాడు సామ్యేలు. ఆమె పరిచయం కూడ పూర్తిగ ఒకరోజు కూడ లేదు. 15వేల మైళ్ళ దూరంలో వుండి సామ్యేలును గురించి సౌమ్యనిగా ఆలోచించే వ్యక్తి ఈమె ఒక్కరే. ఈమె 'లిడియాముండీస్'. ఆ చెక్కు చేత్తో పట్టుకొన్న సామ్యేలు కంట్లో చాలాకాలం తర్వాత కన్నీరు ధారకట్టింది. ప్రక్కన ఆఫీసు గుమస్తా రామ్మూర్తి సామ్యేలును గమనిస్తున్నాడని సామ్యేలుకు తెలీదు. ఉత్తరం చించి, డాలరు చెక్కు చేత్తో పట్టుకొని సంతోషించకుండా ఎందుకు ఏడుస్తున్నాడు సామ్యేలు అనుకొని కుర్చీలోనుండి లేచి 'ఏంటిసార్!' అన్నాడు రామ్మూర్తి జాలిగా. సామ్యేలు కళ్ళు తుడుచుకొని ఇంటికి వెళ్ళి వెంటనే లిడియాముండీస్‌కి ఉత్తరం వ్రాయటం మొదలుపెట్టాడు.

(సశేషం)

క్విజ్ **39**

# ఫిబ్రవరి నెల ప్రశ్న ?

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

1. **యోబునకు మరలా క్షేమస్థితి ఎలా కలిగెను?**
2. **యోబునకు జన్మించిన మగపిల్లలు ఎంతమంది? ఆడపిల్లలు ఎంతమంది?**

**జనవరి నెల ప్రశ్నకు జవాబులు కరెక్టుగా వ్రాసి పంపిన వారు :**

**శ్రీమతి పి.జె. సత్యవాణి, తెనాలి**

**ప్రయత్నించినవారు :**

**1. శ్రీ గాదె ఇన్నారెడ్డి, తుంబాడు**

**2. శ్రీమతి యం. సత్యవతి జాకబ్, నెల్లూరు**

## కొడవటికంటి నవలలు

1. మడిమెను పట్టుకొనినవాడు
2. జప్నత్పనేహు
3. ఆసెనతు
4. అపొస్తలుడు
5. బర్నబా
6. తిమోతి
7. నా చిత్తానుసారుడు
8. గుంట నుండి మింటికి
9. నా స్నేహితుడు
10. తోటలో పనివాడు
11. గోత్రకర్త
12. విశ్వాసంలో ఓ మెట్టు *
13. నా దూత *
14. సువార్తలలోని యేసు *

**పై రచనలు అన్ని ప్రముఖ క్రైస్తవ పుస్తకశాలలలో, పబ్లిషర్స్ వద్ద లభించును.**

*** మూడు పత్రికలలో సీరియల్స్‌గా వచ్చుచున్నవి.**

## ఎస్.యం.ఎస్. (S.M.S.) .పరిచర్య

**ఎవరికైనా ప్రతిరోజు దేవుని వాక్యము ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు ప్రియులు ఎ.యన్.ఆర్.జక్కం గారు ప్రతినెల రూ.500/- అందించుచున్నారు. వారికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| రెవ.డా॥కె.జోసఫ్, ఐ.ఇ.ఆర్.యఫ్ | ఒంగోలు | 1000 |
| డా॥ సోనార్‌బాబు,డి.యం.హెచ్.ఓ. | ఒంగోలు | 1000 |
| డా॥ హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| రెవ. డా॥ యం.యస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| రెవ. డా॥ జెడ్.సి.దేవదానం | కర్నూలు | 1000 |
| రెవ. బి. శ్యాంసన్ | ఒంగోలు | 1000 |
| తేళ్ళ జాన్సన్ | ఒంగోలు | 500 |
| శ్రీమతి రాజకుమారి | నంద్యాల | 300 |
| శ్రీ చీమకుర్తి జాన్ వెంకటేశ్వర్లు | ఒంగోలు | 200 |
| రెవ. ప్రతాప్‌సిన్హా | రాజమండ్రి | 200 |
| శ్రీమతి కృపమ్మ | కావలి | 200 |
| శ్రీ కె. శ్యాంసునీల్ | ఒంగోలు | 150 |
| శ్రీ వై. ఎడ్వర్డ్ | ఒంగోలు | 150 |
| రెవ. జె. యేసురత్నం | ఒంగోలు | 150 |
| శ్రీ మందా కృపారావు | ఒంగోలు | 150 |
| శ్రీ కె. సువర్ణరాజు | ఒంగోలు | 150 |
| శ్రీ వి. ఈనక్‌బాబు | ఒంగోలు | 150 |
| శ్రీ కె. త్యాగరాజు | ఒంగోలు | 150 |
| శ్రీ కడియం ప్రసాద్‌బాబు | ఒంగోలు | 150 |
| శ్రీ గొల్లపూడి భానుమూర్తి | ఎస్.ఎన్.పాడు | 150 |

# పుస్తక సమీక్ష

ఒక రకంగా తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సృజనాత్మక కథా సాహిత్యం కవితలతో పోల్చుకుంటే తక్కువనే చెప్పవచ్చు. ఆ లోటు తీర్చడానికేమో కొండెపోగు బి.డేవిడ్ లివింగ్ స్టన్ 'కుర్చీ చెప్పిన కథలు' లాంటి సంస్కరణ నేపథ్యంలోని కథల తర్వాత ఈ 'అపూర్వయానం' నవలను క్రైస్తవలోకానికి అందిస్తున్నారు.

రచయిత మొత్తం నవలను 22 అధ్యాయాలుగా విభజించి ప్రతీ భాగంలో కాలాన్ని సూచించడం ద్వారా పాఠకుడు ఆ కాల నేపథ్యంలోకి వెళ్ళడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించాడు. ముఖ్యంగా విస్తృత కాల పరిమితి ఉన్న ఈ నవల పాఠకుడ్ని తనతోపాటు తీసుకువెళ్ళ డానికి చాలా అవసరం కూడా. ఒక రకంగా ఈ విభజన రాహుల్ సాంకృత్యాయన్ 'ఓల్గా నుండి గంగవరకు'ను జ్ఞప్తికి తెస్తుంది. అయితే సాంకృత్యాయన్‌ది చారిత్రిక దృక్పథం. లివింగ్‌స్టన్‌ది ఆధ్యాత్మిక దృక్పథం.

సత్యాన్వేషియైన మానవుని చరిత్రే అపూర్వయానంగా మలిచారు. కయీను, హేబెలుల వివాదం నేపథ్యంలో ప్రారంభమై కయీను సంతతికి దేవుడిచ్చిన దర్శన వాగ్దానం నెరవేరే వరకు జరిగిన చరిత్రను అపూర్వయానంలో దృశ్యమానం చేశారు రచయిత. నిజంగా ఈ నవల చదవడం ఒక ఆధ్యాత్మిక స్నానం చేయడం లాంటిది. బైబిల్లో తెగిపోయిన ఓ భాగాన్ని సృజనాత్మకంగా మనకందిస్తారు. దేవదేవునికై కయీను సంతతి అన్వేషణ, ఆ అన్వేషణలో కయీను సంతతి వాడైనా అర్టబాను (చారిత్రిక వ్యక్తి) నిజదేవుడు క్రీస్తును కనుగొనడం అనేది ముఖ్య కథ. అయితే ఈ అన్వేషణ ఒక్క కయీను సంతతిదే కాదు. సమస్త మానవ జాతిది. ఈ అన్వేషణ కాలాలు, నాగరికతలు, దర్శనాలు, తర్కాలు, విభిన్న మతాలు, వాటి సారాంశం గుండా సాగుతుంది. స్థూలంగా ఇది ఒక చారిత్రక ఆధ్యాత్మిక నవలగా చెప్పవచ్చు.

క్రీస్తు అన్వేషణలో ప్రాచీన భారతదేశ చరిత్ర మనకు అవగతమవుతుంది . ఆర్యుల ఆక్రమణలు, గణరాజ్యాలు, రాజరిక రాజ్యాలు, షోడశజనపదాలు, షడ్దర్శనాలు, బౌద్ధ, జైన మతాలు, ఇతర విశ్వాసాలు, బిడారులు, నాటి సామాజిక ఆర్థిక జీవితాన్ని రేఖామాత్రంగా ఈ నవల స్పృశిస్తుంది. అనేక తత్వాలు, దర్శనాలను రచయిత కొంత సుదీర్ఘంగానే వివరించాడు. ఇవి సగటు క్రైస్తవ పాఠకుడికి తన విశ్వాసంను మిగతా మతాల వారికన్న ఎందుకు ఉన్నతమైందో అవగాహణ చేసికోవడానికీ ఉపయోగపడుతుందని రచయిత భవించి ఉండవచ్చు.

నవలలోని కొన్ని సంఘటనలు పాఠకుడి హృదయాన్ని అర్ధము చేస్తాయి. ఎడారి తుఫాను నుండి తన బిడ్డను రక్షించుకోవడానికి స్వర్భానుడి భార్య పుష్కల బిడ్డను బట్టలో చుట్టి చేతులతో పైకెత్తి పట్టుకుని తను సమాధి కావడం నిజంగా పాఠకుడి కాలం ఒక్క క్షణం పాటు ఆగిపోయేలా చేస్తుంది.

వ్యాధి పీడితుడు, బాలుని సంహరణ, ఋణగ్రస్తురాలైన బాలిక విషయాలలో అర్టబాను చూపిన దయ, త్యాగం క్రీస్తును కలిసినప్పుడు, క్రీస్తుతో మాట్లాడినప్పుడు లీలగా కదలాడడం ప్రభువు బోధనల పరమార్థాన్ని వెల్లడించినట్ల యింది.

నోవహుజల ప్రళయం తర్వాత సమస్త మానవజాతి అంతమయినప్పుడు కయీను సంతతి ఎలా బ్రతికి ఉంది అనే దానికి ఒక తార్కిక సమాధానం ఇందులో వుంది. అవసరమైన చోట ఫుట్‌నోట్స్ ఇవ్వడం కూడా పాఠకుడు తన సందేహాలను అవలీలగా దాటే అవకాశాన్ని రచయిత కల్పించినట్లైంది.

పాత్రలు కల్పితాలైనా వాటికి చారిత్రిక నేపధ్యాన్ని చేర్చడంలో ఎక్కడా కాల్పనికత కన్పించదు. విస్తృతమైన వేదాంత విద్య గరపిన నేపధ్యంలో లివింగ్‌స్టన్ వ్రాసిన ఈ నవలలో చరిత్ర, తత్వశాస్త్రము, భూగోళము అన్నీ కలిసిన మానవుని ఆధ్యాత్మిక అన్వేషణ ప్రతిక్రైస్తవ పాఠకుడి కొంతవరకైనా తీరుస్తుంది.

మల్లవరపు ప్రభాకరరావు
హైదరాబాద్.

మార్గదర్శి

# బ్రదర్ భక్తసింగ్

ఒకసారి కెనడాకు ఇంటర్‌నేషనల్ స్టూడెంట్సు కాన్ఫరెన్సు నిమిత్తం వెళ్ళాడు. బ్రదర్ ప్రధాన ప్రసంగీకుడు. ఒకరోజు ఒకరిని అక్కడ దర్శించాలని వెళ్ళి తెలియని పరిస్థితులలో కిందపడ్డాడు. ముంచేయి దెబ్బతింది. వెంటనే ఎముకల డాక్టరు దగ్గరకు తీసికెళ్ళారు. చేతి ఎముకని సరిచేయాలని చెప్పి పూర్తిగా విశ్రాంతిలో ఉండాలని డాక్టరు సలహా ఇచ్చాడు. కాని ఆ దినం ఒక స్థలంలో వర్తమాన మివ్వాలి. అయితే ఆ చేతికి కట్టు కట్టించుకొని ఆ రోజు ఒకరు బైబిలుని పట్టుకోగా ధారాళంగా వర్తమానమిచ్చాడు. ఆ కూటం ఎంతో ఉజ్జీవింపబడింది. అనేకమంది ఆ దినం తిరిగి జన్మించారు. తరువాత మరుసటిరోజు డాక్టరు దగ్గరకు వెళ్లి చేతి ఎముకను సరి చేయించుకొని కట్టు కట్టించు కొన్నాడు. అందువల్లే సహోదరుడి చెయ్యి పూర్తిగా పైకి రాలేకపోవటానికి కారణం. ఈ విధంగా అనారోగ్య పరిస్థి తులు ఎదురైనప్పటికి అంకిత భావంతో ఉపదేశించి ఆత్మ లకై పాటు పడేవాడు.

ఒకసారి సహోదరుడు అమెరికాలో ఉన్నప్పుడు ఒకడు వచ్చి"మీకు ఏమి అవసరాలున్నాయో చెప్పండి"అని అడిగాడు. అప్పుడు సహోదరుడు "మాకు ఏమీ అవసరం లేదు. ప్రభువు మా అక్కరలన్నీ తీరుస్తాడు" అని జవాబి చ్చాడు. అప్పుడు ఆ వ్యక్తి సహోదరుణ్ణి నమ్మక "అనేక మంది మిషనరీలు, బోధకులు డబ్బుకోసం మా దగ్గరకు వస్తుంటారు. అంతేకాక ఇండియా వాళ్ళకు అవసరమైన కార్లు, సైకిళ్ళు, ఇతర పుస్తకాల పట్టీ రాసి మాకు ఇస్తుంటారు" అని అన్నాడు. అప్పుడు మన అపోస్తలుడు "ప్రభువైన యేసుక్రీస్తుకు అమెరికా కంటె ఎంతో ధనముంది. మేము మా అవసరాలన్నిటిని ఆయనకు చెప్పినప్పుడు మాకు కావలసిన దానికంటె అత్యధికంగా ఆయన మాకు దయచేస్తాడు." అని చెప్పగా అతడు మౌనంగా తిరిగి వెళ్లాడు. నిండు మనసుతో, ఆత్మవిశ్వాసంతో, అంకిత భావంతో ప్రభువు పై ఆధారపడేవాడే కాని మానవులపై ఆధారపడేవాడు కాదు. పరిశుద్ధ సమాజ కూడికలకు వేలాది మంది దేవుని బిడ్డలు వచ్చినప్పుడు ప్రభువుపై ఆధారపడి మేలురకమైన ఆహారాన్ని పెట్టిపంపించేవాడు. ఏనాడూ డబ్బును ఎవరి వద్దనుండి ఆశింపలేదు. డబ్బుకోసం ప్రకటనలు చేయడు. బ్రదర్ భక్తసింగ్ ప్రభువుని సేవించేడే కాని డబ్బుని సేవించలేదు. తనకు ఉన్నదాంతోనే తృప్తి చెందాడు. తనకు ఉన్నదాంట్లోనే ఇతరులకు పెట్టేవాడు. సాటివాళ్ళని ప్రేమించి వాళ్ళకు సహాయపడాలనే దృక్పథం కలవాడు. చాలా సంవత్స రాల క్రితం ఒక భిక్షగాడు బ్రదర్‌ని కలిసి ఆకలవుతుందని చెప్పి కొంత డబ్బు ఇవ్వమని అడిగాడు. కాని వాస్తవంగా అతనికి డబ్బు కూడా అవసరం. అయితే సహోదరుడు అతన్ని వెంటపెట్టుకొని హోటల్‌కి తీసుకెళ్ళి భోజనం పెట్టించి, టీ కూడా ఇప్పించి, ఒక అర్థరూపాయిని చేతిలో పెట్టిపంపిం చాడు. సహోదరుడు భక్తసింగ్ సుఖాలపై గురి చూపక మాన అవమానాల్ని, కష్టాల్ని జీర్ణించుకొని ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ మేరకు అంకిత భావంతో దేవుని సేవ చేశాడు.

సహోదరుడి కూడికల సమయాల్లో అనేకసార్లు భూ కంపాలు జరిగాయి. తుఫానులు వచ్చాయి. వరదలు వచ్చాయి. అయినా శత్రువు తీసికొచ్చిన ప్రతి ఆటంకాన్ని శిలువశక్తిచే జయించి, వర్తమానాన్ని ధారాళంగా ఇచ్చి ఉజ్జీవింప చేసే వాడు. ఎటువంటి కష్ట పరిస్థితుల్లో కూడా ప్రజలు కూటాలకు విపరీతంగా వచ్చేవాళ్ళు. ఎంతో మంది తిరిగి జన్మించారు. ఒకసారి కాలింఫాంగ్‌లో పరిశుద్ధ సమాజ కూటాలు జరుగు తుండగా వరదలు వచ్చాయి. ఆ వరదల్లో సహోదరి దేజి చిక్కుకొంది. దేవుని దయవల్ల అపాయం నుండి తప్పించు కొంది. తుఫాను విజృంభించింది. అటువంటి పరిస్థితుల్లో కూడా బ్రదర్ భక్తసింగ్ తన పనిని యధేచ్ఛగా కొనసాగిం చాడు. అటువంటి వరదల్లో కూడా చుట్టుపక్కల ప్రజలు ఎందరో వచ్చి ఆత్మీయ మేలును పొందారు.

(సశేషం)

# కనువిప్పు

### యూనివర్సిటీ కాలేజిలో క్రొత్తగా చేరిన ఒక విద్యార్థితో ఒక క్రైస్తవ లెక్చరర్ గారి సుదీర్ఘ సంభాషణ

**విద్యార్థి:** సార్, మరో ధర్మసందేహం! మీరు పైనుదహరించిన "సమయానుకుల క్రైస్తవుల కోవకు చెందిన" సోదర సోదరీలు ఇంతకాలంగా అబద్ధపు (దొంగ) సర్టిఫికేట్లు కల్గియుండుట అనే "మరణకరమైన పాపములో" నిలిచియుంటూ, దేవుణ్ణి దు:ఖపరుస్తూ, ప్రభుత్వ ఉచిత సౌకర్యాలు అందరికీ పునరుద్ధరించబడగానే అకస్మాత్తుగా తమ అబద్ధపు (దొంగ) సర్టిఫికేట్లను రద్దు చేయించుకొని క్రైస్తవులని నిరూపించే సత్యమైన సర్టిఫికేట్లను సంపాదించి ఈ దశలో నిజక్రైస్తవుల జాబితాలో చేరబోవుటను దేవుడు క్షమిస్తారంటారా?

**లెక్చరర్:** ఇప్పటికైనా తమ తప్పును అర్ధము చేసుకొని, దానిని ఒప్పుకొని, న్యాయబద్ధమైన సర్టిఫికేట్లను పొంది "మేము క్రైస్తవులమే" అని ప్రభుత్వ రికార్డుల్లోను, స్కూలు, కాలేజీ రికార్డుల్లోను, సమాజంలోనూ ఏసుక్రీస్తు ప్రభువుని బాహాటంగా ఒప్పుకోబోవుచున్నందువల్ల దేవుడు వారిని తప్పక క్షమిస్తారు. ఈ విషయంలో దేవుని వాక్యములే మనకు ఆధారం. ఎట్లనగా–

లూకా సువార్త 6:35లో ప్రభువైన యేసుక్రీస్తువారు ఈ విధంగా అంటున్నారు – "ఆయన (దేవుడు) కృతజ్ఞత లేనివారి యెడలను, దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు." అంటే – ఏసుక్రీస్తును తమ స్వరక్షకునిగా అంగీకరించి, ఆయనను ధరించుకొని, నూతన జీవితాన్ని ప్రారంభించిన క్రైస్తవ సోదర సోదరీలు ఆయన తమ కొరకై చేసిన శిలువ బలియాగం ద్వారా ఉచితంగా పొందిన "రక్షణ" విషయంలోనూ, ఆయన ద్వారా తాము "నీతిమంతులుగా తీర్చబడిన" విషయంలోనూ కొంచమైనా ఆయనకు కృతజ్ఞత చూపించకుండా, ఆయన నామ మహిమార్ధమై ఆర్థిక హింసను, సామాజిక హింసను, విద్యా–ఉద్యోగ హింసను సంతోషంగా స్వీకరించుటకు ఇష్టపడకుండా "ఆయనను ఎరుగము" అని తేల్చి చెప్పే అబద్ధపు (దొంగ) సర్టిఫికేట్లను కల్గియుంటూ తద్వారా చాలా కాలంగా ప్రభుత్వ ఉచిత సౌకర్యాలన్నిటినీ దొంగచాటుగా అనుభవిస్తున్నప్పటికీ ఆ విషయమై ఇప్పుడు మనస్సు మార్చుకొనబోవుచున్నందు వల్లనూ, తమ అబద్ధపు (దొంగ) సర్టిఫికేట్లను "ఉపకారియై" యుంటాడని తెలియుచున్నది. **అంటే, దేవుడు వారిని తప్పక క్షమిస్తారని మనం గ్రహించవలెను.**

అంతేకాక, వారు ఇంతకాలం అబద్ధపు (దొంగ) సర్టిఫికేట్లను కల్గియుండుటనేది వారి విషయంలో ఒక "మరణకరమైన పాపమని" వారింతవరకూ ఎరుగనందు వల్లనూ, ఇప్పుడా విషయం తెలుసుకొని మనస్సు మార్చుకొనబోవుచున్నందువల్లనూ, సత్యమైన సర్టిఫికేట్లను పొందబోవుచున్నందువల్లనూ "అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని" అని 1తిమోతి 1:13లో చెప్పబడిన దేవుని వాక్యం ప్రకారం వారందరూ దేవుని చేత "కనికరించబడతారని" తెలియుచున్నది. మరియు, వారిది ఇంతకాలం "తెలియక చేసిన పాపం" గనుక సంఖ్యా కాండం 15:25 ప్రకారం వారు క్షమించబడతారని తెలియుచున్నది. **అంటే, దేవుడు వారిని తప్పక క్షమిస్తారని గ్రహించవలెను.**

మరియు, వారు ఇంతకాలంగా చేస్తూవస్తున్న పాపాన్ని ఇప్పుడు మానివేస్తున్నందువల్ల యెహెజ్కేలు 18:27-28 ప్రకారం వారు మరణాన్ని జయిస్తారని (బ్రతుకుతారని) తెలియచున్నది. అంటే, దేవుడు వారిని తప్పక క్షమిస్తారని గ్రహించవలెను. మరో విషయమేమిటంటే –వారిప్పుడు కల్గియుండబోవుచున్న సత్యమైన సర్టిఫికేట్లనూ, వారిప్పుడు ప్రభుత్వంతోనూ, సమాజంతోనూ "మేము క్రైస్తవులము" అని బాహాటంగా సాక్ష్యం పలుకబోవుచున్నందు వల్లనూ, "అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును" అని సామెతలు 28:13లో చెప్పబడిన దేవుని వాక్యం ప్రకారం వారందరూ తప్పనిసరిగా దేవుని దృష్టిలో కనికరము పొందెదరని తెలియుచున్నది. **అంటే, దేవుడు వారిని తప్పక క్షమిస్తారని గ్రహించవలెను.**

(సశేషం)

# విశ్వాసకర్త యేసుప్రభువు

దేవుడు మానవులను ఎంతగా ప్రేమిస్తాడో, మానవులు తమ కార్యముల వలన దేవుని అంతగా బాధిస్తారు. అందుకు మేమే ఉదాహరణ. మా జీవితంలో దేవుడు లెక్కలేనన్ని అద్భుతాలను చేశాడు. అయినా ప్రతీసారీ అవిశ్వాసంతో, అపనమ్మకంతో దేవుణ్ణి బాధిస్తూనే వున్నాము. 'హన్నాకృప' ఆఫీసుకి కంప్యూటర్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాము. అప్పు చేయాలని, ఇన్‌స్టాల్‌మెంట్‌లో తీసుకోవాలని అనుకున్నాము. అప్పుడు దేవుడు ఎంతో బాధ పడి వుంటాడు. మీ అవసరాలెన్నో నేను తీర్చాను. ఈ అవసరం కూడా నేను తీర్చలేననా మీరు మీ స్వంత ప్రయత్నాలు చేస్తున్నారు అని బాధపడి వుంటాడు. ఒక్క పైసా అప్పు చేయకుండా ఒక్కసారే కంప్యూటర్ కొనిచ్చాడు దేవుడు. ఈ అద్భుతకార్యాన్ని మనసారా అస్వాదించాము. దేవుని ఆశ్చర్యకార్యానికి ఉబ్బితబ్బిబ్బయ్యాము.

అంతే వెంటనే మర్చిపోయాము. మళ్ళీ ఇంకో అవసరం. ఈసారి హన్నాకృప పాఠకులకు క్యాలెండరు అందించాలన్న కోరిక. క్యాలెండర్ ప్రింట్ చెయ్యగలమా? లేదా అన్న అనుమానం, అపనమ్మకం, అవిశ్వాసం. మళ్ళీ మా అవిశ్వా సానికి దేవుడు బాధపడటం షరా మామూలయ్యింది. అయినా దేవుడు మా అవిశ్వాసానికి మమ్మల్ని శిక్షించలేదు. పైగా ప్రేమతో మమ్మల్ని ధైర్యపరుస్తూనే వున్నాడు. ఎంతో టెన్షన్. సమయానికి క్యాలెండర్ అందించగలమా అని. దేవుడు కంప్యూటర్ ఇవ్వడం వల్ల క్యాలెండర్ డిజైన్ అయితే చెయ్యగలిగాము కాని, ప్రింటింగ్ చెయించటం మా వల్లకాని పని. కొన్ని వేల రూపాయలతో కూడుకున్న పని. మాకు సంబంధించినంత వరకు అది డబ్బుతో కూడుకున్న పని. అది వేలు కానివ్వండి, లక్షలు కానివ్వండి. కాని దేవునికి సంబంధించినంత వరకు అది విశ్వాసానికి సంబంధించినది. అది కూడా ఆవగింజలో అర్థభాగమే. మరి ఆ కొంచెం విశ్వాసం కూడా లేకుండా దేవునికి ఎలా ఇష్టులుగా వుండాలి? 'విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను గదా. హెబ్రీ. 11:6. ఈ వాక్యము మేము క్యాలెండరులో ముద్రించాము. అయినప్పటికీ అవిశ్వాసం.

డిసెంబర్ చివరి వారంలో ఒక సహోదరి చెప్పింది 'ఒక సహోదరుడు హన్నాకృప కొరకు వెబ్‌సైట్ తయారు చేయడానికి డబ్బు సహాయం చేయడానికి ఒప్పుకున్నాడని' అప్పుడు ఆ సహోదరునికి ఫోన్ చేసి క్యాలెండర్ విషయం చెప్పినప్పుడు కొంత ధనసహాయం చేయడానికి సమ్మతించాడు. అయినప్పటికీ అది చాలదు. మళ్ళీ వెతుకులాట. ఎవరు సహాయం చేస్తారా అని చూడటం. మరలా దేవున్ని బాధించటం. పైకి మాత్రం దేవుడు ఏదో అద్భుతం చేస్తాడులే అని మమ్మల్ని మేము సముదాయించుకోవడం. ఇదీ తంతు.

ఒకరోజు 'హన్నాకృప' కుటుంబ సభ్యులు జక్కంగారు కుటుంబ సమేతంగా మా గృహమును దర్శించారు. వారి రాక మాకెంతో ఆనందాన్ని కలిగించింది. వారు రచించిన 'నడచి వచ్చిననక్షత్రం' నాటకము ముద్రించే పనిని 'పుష్పాంజలి పబ్లికేషన్స్' ద్వారా ముద్రించమని మాకు అప్పచెప్పియున్నారు. దాని కవరు పేజీ ముద్రణ నిమిత్తం ఐదువేల రూపాయలను ఇచ్చారు. తరువాత మాటల సంధర్భంలో మీకు ఏదైనా ధనసహాయం కావాలంటే నేను చేస్తాను అని చెప్పటం జరిగింది. మేము క్యాలెండరు విషయం చెప్పాము. అప్పుడాయన కవరు పేజీ నిమిత్తం ఇచ్చిన డబ్బును క్యాలెండరుకు ఉపయోగించమని చెప్పారు. దేవునికి స్తోత్రము.

అయినప్పటికీ క్యాలెండర్ ముద్రణకు ఇంకా డబ్బులు అవసరమైయున్నది. ప్రస్తుతానికి మా దగ్గరున్న డబ్బుతో విజయవాడ వెళ్ళాము. అక్కడికి వెళ్ళాక మా పెద్దక్క ఫోన్ చేసి మిగతా డబ్బును సహాయం చేయడానికి అంగీకరించింది. మొత్తం మీద క్యాలెండర్ ప్రింట్ చేయటం అనే ప్రహసనం ముగిసింది. 'హన్నాకృప' పాఠకులకు రంగుల క్యాలెండర్ అందించాలన్న మా కోరిక నెరవేరింది. ఇదంతా చూసినప్పుడు నాకనిపించింది అసలు క్యాలెండరు ప్రింట్ చేయించాలన్న కోరికను అమలుచేయకపోతే ఇంత మానసిక వ్యథ వుండదేమో నని. అయితే మరి విశ్వాసానికి పరీక్ష ఏది? క్రియలు లేని విశ్వాసము మృతము. కావలసినంత ధనము వున్నట్లయితే లేదా అనుకున్నదే తడవు అవసరమైన ధనాన్ని దేవుడు వెంటనే ఇచ్చినా కూడా దేవుని మీద ఆధారపడాల్సిన అవసరం ఏం వుంటుంది. మరి మేము క్యాలెండరు చూచిన ప్రతిసారీ మా విశ్వామే కాక మా అవిశ్వాసం కూడ మాకు జ్ఞాపకం వస్తూనే వుంటుంది. విశ్వాస కర్త యేసుప్రభువు, దానిని కొనసాగించేవాడూ ఆయనే.

H

సాక్ష్యము

# యస్.ఏ.టి.ఆర్. ప్రసాద్

హన్నాకృప జనవరి 2008 సంచికలో ప్రచురించ బడిన కలను దానియొక్క ఆత్మీయ భావమును నేను వివరించాను. దానియొక్క నెరవేర్పును ఈ సంచికలో వివరించుచున్నాను. కనుక దయచేసి పాఠకులు జ్ఞాపకముం చుకొని దీనిని పఠించవలయునని కోరుచున్నాను.

25-1-2007వ తేదీన ఉదయము అల్పాహారము తీసికొనిన పిదప నాకు శ్వాస సరిగ్గా ఆడనందున హాస్పటల్ కు వెళ్ళితే డాక్టరు ట్రీట్‌మెంట్ ఇచ్చినారు. అప్పటికి అది ఉపశమనమే కాని మరుసటి దినమున ఆ సమస్య మరలా వచ్చినది. శరీరములో ఏదో తీవ్రమైన సమస్య ఉన్నదని గుర్తెరిగి వెంటనే హైదరాబాదు నిమ్స్‌కి తీసుకొని వెళ్ళమని సలహా ఇచ్చినాడు. అందువలన ఆలస్యం చేయ కుండా ఆ రాత్రికే కారు మాట్లాడుకొని నేను, నాభార్య కలిసి హైదరాబాదు వెళ్ళాము. మా కోడలు నిమ్స్ హాస్పటల్‌లో స్టాఫ్‌నర్స్‌గా పనిచేయుచున్నందున నన్ను వెంటనే అక్కడ చేర్చుకున్నారు.

అడ్మిట్ అయిన పిదప వారు అన్నీ పరీక్షలు కొనసా గించిన తరువాత ట్రీట్మెంట్ మొదలు పెట్టినారు. హార్ట్ స్పెషలిస్ట్ అయిన డా॥పట్నాయక్ గారు, డా॥ శేషగిరిగారు నన్ను ట్రీట్మెంట్‌లో ఉంచినారు. వారిద్దరి పర్యవేక్షణ క్రింద నేను కోలుకుంటున్నాను. రెండవ రోజునే ప్రమాదకర పరిస్థితి నుండి బయటపడినానని వారిద్దరు చెప్పినప్పుడు సంతోషించాను. కాని నా మనస్సులో ఒక తీవ్రమైన అసంతృప్తి చెలరేగు తుంది. ఎందుకు నా జీవితములో ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నవి? దేవుడు నాకు ఏదో నేర్పించాలనే ఉద్దేశ్యము కలిగి ఉన్నాడు. నేను అర్థం చేసికోలేకపోతున్నానే అనే దిగులు నాలో చెలరేగింది. నేను దేవుని వాక్యమును ధ్యానించుచుండగా ఈవాక్యము వచ్చినది.

ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును యోహా. 14:26 పరిశుద్ధాత్మ దేవుని సంధించాలంటే ప్రార్థన ఒక్కటే మార్గము. కనుక ప్రార్థించడం మొదలు పెట్టినాను. హృదయములో తీవ్రతగలవానినై ప్రార్థించడం మొదలు పెట్టాను.

దేవుడు తన గ్రంధములో నుండి కీర్త. 119:35-37 వచనములను నా దృష్టికి తెచ్చినాడు. అవేమనగా

35 నీ ఆజ్ఞల జాడను చూచి నేను ఆనందించుచున్నాను.
దానియందు నన్ను నడువజేయుము.
36 లోభము తట్టుకాక నీ శాసనముల తట్టు
నా హృదయమును త్రిప్పుము
37 వ్యర్థమైన వాటిని చూడకుండ నా కన్నులు
త్రిప్పివేయుము.నీ మార్గములో నడుచుకొనుటకు
నన్ను బ్రతికింపుము.

ఆహా, ఈ పరిణామము తరువాత నా హృదయములో ఎంతో సంతోషం, సంతృప్తి కలిగినవి. కీడును శంకించే మనస్సు నాలోనుండి పూర్తిగా తొలగించబడినది. నా జీవితంలో దేవుడు గొప్ప స్పష్టత కార్యం చేయనుద్దేశ్యము కలిగి ఉన్నాడని నా మనస్సుకు గోచరించినందున నా హృదయంలో ఎంతో సంతృప్తి మరియు సంతోషం కలిగినది. ఈ సంతోష సమయంలో ఈ విధంగా నేను తీర్మానం చేసికొన్నాను అదేమనగా, శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని. ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను. (కీర్తన 119:67).

ఇక ఎన్నడు కూడ త్రోవ విడిచిపెట్టకుండా దేవుని మార్గంలోనే విశ్వాసం కలిగి ఎట్టి పరిస్థితిలోను అపనమ్మకం కలిగియుండకూడదని నేను తీర్మానించుకొన్నాను. ఇదే నా నూతన సంవత్సరము 2008 యొక్క తీర్మానము. దేవుడు ఈ తీర్మానాన్ని కొనసాగించే విధంగా ప్రార్థనా జీవితం కలిగి ఉండటానికి నిశ్చయించుకొన్నాను.

ఒక వ్యక్తిని ప్రేమించాలంటే మనుష్యులకు చాలా కష్టమైనపని. అందుకు శుద్ధహృదయం అవసరం. ఎందుకంటే హృదయంలో సమస్తమైన దురాలోచనలు దాగి యుంటవి గనుక మొదట హృదయాన్ని శుద్ధి చేసుకుంటే అప్పుడు దేవుడు శుద్ధహృదయంలో నివసించడానికి ఇష్టపడతాడు. శరీరమునైతే స్నానము ద్వారా శుద్ధిచేసుకుంటాము. మరి హృదయాన్ని శుద్ధి చేసుకోవడమేలాగని ఆలోచిస్తే దేవుడు బయల్పరచిన విషయాన్ని ఈ క్రింద పొందుపరచుచున్నాను.

మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములు గల

...మిగతా 9వ పేజీలో

బాలల శీర్షిక

# మీ పిల్లలకోసం ఏడ్వండి

ప్రభువైన యేసుక్రీస్తు సిలువమోస్తూ స్త్రీలను ఉద్దేశించి పలికిన పలుకులివి. యేసుప్రభువు చిన్నపిల్లలకు ఎంతో ప్రాముఖ్యత నిచ్చినట్లు తెలుస్తుంది. నేడున్న పరిస్థితులలో తల్లిదండ్రులు తమ బిడ్డలను దేవునిలో పెంచటం కత్తిమీద సాములాంటిది. కారణం, నేడు విస్తరించిన ఈ టెక్నాలజీ తల్లిదండ్రులు తమ బిడ్డల మీద వారి దృష్టి కేంద్రీకరించటానికి ఎంతో ఆటంకమైవుంది. నేటి వినోద సాధనాలవల్ల తల్లి దండ్రులే దేవునికి దూరమైపోతున్న పరిస్థితులు వచ్చాయి. నేడున్న ఈ ప్రసారసాధనాలు టి.వి., కంప్యూటర్, సెల్‌ఫోన్‌ల వల్ల మనిషి జీవితం ఎంతో బీజీ అయ్యింది. ఇరవై అయిదు సంవత్సరాలకు పూర్వం రేడియో ఒక్కటే వినోద సాధనంగా వుండేది. అది కూడా రోజులో కొంత సమయం మాత్రమే. కాని నేడు టి.వి.లో 24 గంటలూ ప్రోగ్రామ్స్ రావడం, అనేక రకాల ఛానళ్లు వుండటం, పిల్లలకు కూడా ప్రత్యేకమైన ఛానళ్లు రావడంవల్ల పిల్లలు తమ విశ్రాంతి సమయాన్ని టి.వి.కి మాత్రమే పరిమితం చేస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలసి టి.వి. చూడటంవల్ల పిల్లలను చూడకుండా వారించటానికి వీలు లేకుండా వుంది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే పిల్లల యొక్క ఆధ్యాత్మిక జీవితంలో రాబోయే విపత్తును ఎవరు ఆపగలరు?

'చిన్నపిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి, పరలోకరాజ్యము ఈలాటి వారిదే' (మత్తయి 19:14) అని యేసుప్రభువు చెప్పాడు. చిన్నబిడ్డలను దేవుని యొద్దకు పంపకపోవడమే వారిని ఆటంకపరచటం. వారియొక్క ఆధ్యాత్మిక స్థితి మీద దృష్టి పెట్టకపోవడమే బిడ్డలను దేవునికి దూరం చేయడం. మరి అలాంటి వారి విషయంలో దేవుడు ఏం చెప్తున్నాడంటే 'నాయందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో ఒకనిని అభ్యంతరపరచు వాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు" (మత్తయి 18:6). చూశారా, బిడ్డలను దేవునికి దూరం చేసే వారి విషయంలో దేవుడు ఎంత కోపంగా వున్నాడో?

కాబట్టి, మన బిడ్డల యొక్క భవిష్యత్ తీర్చిదిద్దే దేవుని యొద్దకు బిడ్డలను పంపక, నాశనం చేసే టి.వి.కి అలవాటు చేయడం మనం ఎక్కిన చెట్టుకొమ్మ మనం నరుక్కున్నట్టే. ఈ లోక మర్యాద చొప్పున మన బిడ్డల భవిష్యత్ కోసం మనం ఎన్నో లక్షల రూపాయలు వారి చదువుల కొరకు ఖర్చు చేస్తున్నాము. వేలు, లక్షల రూపాయలు ఖర్చుచేసి ఈలోక జ్ఞానం నేర్పిస్తున్నామే కాని, ఉచితంగా దొరికే దేవుని జ్ఞానాన్ని నేర్పించటానికి నిర్లక్ష్యం చేస్తున్నాము. చిన్నతనం నుండి బిడ్డలను సండేస్కూలుకి పంపడం వారి ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలు చేస్తుంది.

బిడ్డల వల్ల తల్లిదండ్రులు అనుభవించే నరకానికి కారణం ఎవరు? తల్లిదండ్రులు కాదా? బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పే బాధ్యత ఎవరిది? తల్లిదండ్రులది కాదా? ఉన్నత చదువులు చదివించటమే తమ లక్ష్యంగా పెట్టుకున్న తల్లిదండ్రులు వారి ఆధ్యాత్మిక ఎదుగులను పూర్తిగా నిర్లక్ష్యం చేయటం వల్ల వచ్చే పర్యవసానాలను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు పశ్చాత్తాపపడీ ప్రయోజనం లేదు. అందుకే యేసయ్య ఎంతో భారమైన సిలువ మోస్తున్నప్పటికీ బిడ్డల విషయమైన ఆవేదనను వ్యక్తం చేస్తూ బిడ్డల విషయం గుర్తు చేస్తున్నాడు. మరి మన బిడ్డల విషయంలో మనం భారం కలిగివున్నామా? ఇకనైనా మన బిడ్డలను దేవునిలో పెంచుటకు తగిన నిర్ణయం తీసుకుందాం. H

**పాఠకులకు గమనిక**

ఈ సంవత్సరము (2008) నుండి పత్రిక సంవత్సర చందా **150/-** రూపాయలకు పెంచడమైనది. మేము పంపించే పత్రిక 90% మందికి ఉచితంగా వెళ్తుంది. ఈ పత్రిక ఉచితంగా పొందుతున్న వారిలో ఎక్కువ మంది అన్యజనులే. అంటే చందా పంపించే కొద్దిమంది ద్వారానే ఈ పత్రిక నడిపించబడుతుంది. క్రమం తప్పకుండా చందా పంపే వారు మా సాహిత్య సేవలో మమ్ములను అర్థం చేసుకుని మాతో సహకరిస్తున్నందుకు వారికి మా కృతజ్ఞతలు. చందా పంపదలచిన వారు మా యొక్క బ్యాంక్ (S.B.I.) ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10957294362** ద్వారా పంపవచ్చును. కనుక పాఠకులు గమనించ ప్రార్థన.

# కృతజ్ఞత

యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది. కీర్తన. 116:15. శ్రీమతి కొడవటికంటి హన్నమ్మగారి మరణము యెహోవా దృష్టికి ఎంత విలువైనదో ఆయన జరిపించిన 25వ జ్ఞాపకార్థ స్తుతి కూటము వలన తెలుస్తుంది. ఊహించని రీతిలో ఆమె యొక్క జ్ఞాపకార్థ కూడిక జరగటం, ఆ పనికి దేవుడే పూనుకోవడం ఆశ్చర్యకరం. హన్నమ్మగారు చనిపోయిన 25 సంవత్సరాల తర్వాత ఆమెను ఈ విధంగా జ్ఞాపకం చేసుకోవడం అది దేవుని చిత్తమే.

1965లో రెవ. కృపాదానం, హన్నమ్మగార్లు స్థాపించిన 'ఒంగోలు చిల్డ్రన్ హోమ్' అమెరికాలోని పాసడినాలోని వరల్డ్‌విజన్ సంస్థకు డైరెక్టుగా సంబంధం కలిగిన తర్వాత 65 మందితో స్థాపించిన అనాథ శరణాలయంలో 400 మంది చేరారు. 1975 వరకు వరల్డ్ విజన్ సపోర్టుతో నడచిన శరణాలయం వరల్డ్‌విజన్‌కు స్వస్తి చెప్పి కృపాదానంగారి స్నేహితుల ద్వారా నడచింది.

ప్రకాశం జిల్లా కె.బిట్రగుంట, గర్నెపూడి నుండి 20 మంది శరణాలయంలో చేరి, చదివి, గొప్ప స్థితిలో మంచి కుటుంబాలతో జీవిస్తున్నారు. వారిని రక్షణ మార్గము లోనికి వ్యక్తిగత సేవ ద్వారా నడిపించిన హన్నమ్మగారి జ్ఞాపకార్థంగా వారి పిల్లలకు, కొందరు వారు స్థాపించి నడిపిస్తున్న సంస్థలకు 'హన్నా' అని పేరు పెట్టుకున్నారు. వీరిలో అనేకులు అనేక పర్యాయాలు నన్ను కలసినప్పుడు మా తల్లి హన్నమ్మగారి ద్వారా వారు పొందిన ఆత్మీయ మేలులు మాట్లాడేవారు.

హన్నమ్మగారి 25వ జ్ఞాపకార్థ స్తుతికూటానికి 4 నెలల ముందు నుండి నాటి శరణాలయములో చదివిన వారికి హన్నాకృప పత్రిక ద్వారాను, వ్యక్తిగతముగా ఉత్తరాల ద్వారా తెలియజేయటం జరిగింది. ఆ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా రెవ.డా॥ యం.యస్.శాంతవర్ధన్‌గారిని ఆహ్వానించినప్పుడు, మా అభ్యర్ధనను మన్నించి స్వంత ఖర్చుతో ఒంగోలు వచ్చి ప్రభువు వాక్యంను అందించారు. ముఖ్యఅతిథిగా ప్రకాశంజిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డా॥ సోనార్‌బాబుగారు విచ్చేశారు. ఆ కార్యక్రమమంతటిని ప్రభువు విజయవంతంగా నడిపించాడు.

హన్నమ్మగారి పదవ సంతానం, ఐదవ కుమారుడు అయిన నేడు కంపాషన్ మిషన్‌లో సీనియర్ ఫెసిలిటేటర్‌గా పనిచేస్తున్న జోనాతాన్‌గారు తన తల్లి జ్ఞాపకార్థకూడికకు పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు సుమారు 100 మంది కుటుంబ సభ్యులు హన్నమ్మగారి జ్ఞాపకార్థ కూడికలో పాల్గొన్నారు.

1965లో దర్శి దగ్గర చందలూరు గ్రామము నుండి వచ్చి శరణాలయంలో చేరిన **రొక్కరోకల కాశయ్య,** అతని భార్య సంతోషం జ్ఞాపకార్థ కూడికకు రావడమే కాక, ఏర్పాటు చేయబడిన అన్నదాన కార్యక్రమములో పాల్గొని పేదలకు అన్నం వడ్డించి, వారు తిన్న విస్తర్లు తీస్తూ ఎంతో పరిచర్య చేశారు. ఆ రోజు రాత్రి 11 గంటల వరకు వారు పడిన శ్రమ మరువలేనిది. పదిమంది చేయాల్సిన పని ఆ భార్యాభర్తలిద్దరే చేసి హన్నమ్మగారి రుణం తీర్చుకున్నారు. తనను పెంచి పెద్ద చేసిన హన్నమ్మగారికి కృతజ్ఞతగా జ్ఞాపకార్థ కూడికలో 'వెట్టిచాకిరి' చేసి లోకంలో ఇంకా మనుష్యులలో **'కృతజ్ఞత'** అనేది ఇంకా మిగిలివుందని తెలియజేశాడు. దేవుడు ఆ దంపతులను దీవించకుండా వుండగలడా? కాశయ్య పశ్చిమగోదావరి జిల్లాలోని బుట్టాయ గూడెం ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్. జూనియర్ కాలేజీలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్నాడు.

శరణాలయంలో చేరి నేడు గుంటూరు స్టేట్‌బ్యాంక్‌లో పనిచేస్తున్న వెంకట్రావు అతి కష్టం మీద సెలవు పొంది ఈ కార్యక్రమానికి హాజరై తన సాక్ష్యమును సభలో చెప్పాడు. హన్నమ్మగారిపై ఆయనకున్న ప్రేమను మరువలేనిదని రుజువు చేశాడు. దేవుడు వారిని దీవించును గాక! ఇంకా ఎంతో మంది హన్నమ్మగారి ద్వారా మేలులు పొంది తమ ఆత్మీయ జీవితంలో హన్నమ్మగారిని మరువలేరు అనటానికి కాశయ్య, వెంకట్రావులే సాక్ష్యము. హన్నమ్మగారి జ్ఞాపకార్థ కూటము జరిగిన తీరుతెన్నులు పరిశీలించినప్పుడు హన్నమ్మగారి 25వ జ్ఞాపకార్థకూటమును దేవుడే జరిపించాడని అర్థమవుతుంది. దేవుని నామమునకు స్తోత్రములు కలుగునుగాక!

H

# సువార్తలలోని యేసు కథ

తను శరీరధారియై ఈ లోకములో జీవించినంత కాలం సేవలో ఎక్కువభాగం గలలియ ప్రాంతంలో గడిపాడు. అయితే యూదుల పండుగలకు యెరూషలేము వెళ్ళినప్పుడు ఆ ప్రాంతంలో సేవచేశాడు. రాత్రి జామున సాధారణంగా శిష్యుడైన యోహాను యాకోబులకు యెరూషలేములో కలిగియున్న ఇంటిలో కాని, యెరూషలేముకు దాదాపు రెండు మైళ్ళ దూరంలో ఒలీవల కొండకు తూర్పున ఉన్న బేతనియలోని మార్త మరియల ఇంటిలో కాని తన శిష్యులతో కలసి బస చేసేవాడు. తన ఈ ఆఖరు ప్రయాణంలో యూదా మత ప్రవిష్టులు ఆయనను సభ ఎదుట విచారించుటలో విఫలమైన రాత్రి ప్రత్యేకంగా ఒలీవల తోటలోని చెట్లక్రింద రాత్రి గడిపి తెల్లవారకముందే దేవాలయ ప్రాంగణంలో కూర్చుని ప్రజలకు బోధిస్తున్నప్పుడు శాస్త్రులు పరిసయ్యులు వ్యభిచార క్రియలో పట్టుబడిన స్త్రీని మాత్రం తీసికొని  దేవాలయం వద్ద వున్న యేసు దగ్గరకు తీసికొని వచ్చారు. ఈ క్రియలో పాల్గొన్న పురుషుని వారు వెంటబెట్టుకొని రాలేదు. యెరూషలేము రోమా ప్రభుత్వ ఆధీనంలోకి రాక ముందు మరణశిక్షను సన్హెడ్రిన్ సభవారే నిర్ణయించారు. ఇప్పుడు వారికి ఈ అధికారం తీసేశారు.

ఇప్పుడు పాపములో పట్టుబడిన స్త్రీని మాత్రం యేసు దగ్గరకు తీసికొని వచ్చింది. ఆమె యెడల ద్వేషముతో కాని సమాజము పాడైపోతుందని కాదుగాని యేసును ఇరికించాలని వారి కోరిక. మోషే ధర్మశాస్త్రానుసారంగా రాళ్ళతో చంపబడ వలసిన వ్యక్తిని ఊరి వెలుపలకి తీసికొని వెళ్లి అతని రెండు చేతులు వెనుకకు త్రిప్పి కట్టివేసి ఎత్తైన ఒక స్థలం నుండి వెల్లకిల పడవేసి అతని రొమ్ము మీద పెద్ద బండను ఎత్తైన స్థలము నుండి వేసినప్పుడు అతను చచ్చిపోతాడు. ఇందుకు సాక్షులు వారి పైవస్త్రమును ఒక వ్యక్తి పాదముల పెట్టి –మేము ధర్మశాస్త్రాన్ని ఆచరిస్తున్నామని చెప్తారు. రాతితో కొట్టబడిన వ్యక్తి ఇంకా బ్రతికి వుంటే అప్పుడు సమాజమంతా కలసి అతని మీద రాళ్ళు విసరాలి.

ఇప్పుడు యేసు ధర్మశాస్త్రానుసారంగా ఆమెను రాళ్ళతో కొడుతుంటే రోమా సామ్రాజ్యానికి లోబడినవాడు కాదని నిరూపణ అవుతుంది. ఆమెను వదలివేయమంటే ధర్మ శాస్త్రానికి వ్యతిరేకి అని చెప్పబడుతుంది. యేసు వారితో వాదించలేదు. ఆమెను తన దగ్గరకు తీసికొని వచ్చిన వారి వ్యక్తిగత పాప జీవితాన్ని బయట పెట్టలేదు. మొదట్లో వున్న  జనానికి రెండింతలు, మూడింతలుగా సంఖ్య పెరిగిపోతుంది. యేసుప్రభువు ముఖంలో ఏ భావము ఎవరూ గ్రహించలేదు. ఆమెను తీసికొని వచ్చిన పెద్దలకు ఏమీ పాలుపోవడం లేదు. ఈ జనసంఖ్యలో తను వ్యక్తిగత పాపములు తెలిసినవారు ఉండి ఉండవచ్చు. యేసు నోట ఏ మాట వచ్చినా అది వారి ప్రణాళిక నెరవేరు తుంది.

యేసు మనుష్యుల ఆంతర్యము నెరిగిన వాడు. గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్య నవసరము లేదు. యేసు వంగి నేలమీద కూర్చుని మట్టిలో తన వ్రేలితో వ్రాస్తున్నాడు. యేసు తలెత్తి చుట్టువున్న జనసమూహములోని శాస్త్రుల పరిసయ్యులలో ఒకరి తర్వాత మరియొకరిని చూస్తు న్నాడు. ఇంతలో ఆ గుంపులో నుండి మరియొక స్వరము 'ఈ స్త్రీని ఏమి చెయ్యాలి?'.  యేసు నేల మీద తన వ్రేలితో ఏదో వ్రాస్తూనే వున్నాడు. ఆయన తల పైకెత్తి 'మీలో పాపము లేనివాడు మొదట ఆమె మీద రాయి వేయవచ్చును' అని అందరితో చెప్తున్నట్లు చెప్పి తలవంచి నేలమీద వ్రాయసాగాడు.

ఆయన నేలమీద వ్రాస్తున్నది వారి పాపముల గురించా? వారి పేర్లు, వారి పాపములు వ్రాస్తున్నాడా? దగ్గరకు వచ్చి చూడటానికి ఎవరికీ ధైర్యంలేదు. కాని ప్రతి ఒక్కరూ వారి మధ్యలో వున్న ఆమెను చూడటం, ఆమెను గురించి మాట్లాడటం మానేసి, ఎవరి జీవితాల గురించి వారే ఆలోచించుకోసాగారు.

ఆ గుంపులో పెద్దవాడు మొదలుకొని చిన్నవారి వరకు అన్నీ వయసుల వారున్నారు. పండుగకు వచ్చిన అన్ని ప్రాంత ముల వారు కూడ వున్నారు. యేసు మాట అందరి హృదయా ల్లోనూ ప్రవేశించింది. వారందరి మనస్సాక్షిని నిద్రలేపింది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ మధ్యలో కూర్చునివున్న ఆ స్త్రీ స్థానములోకి వెళ్ళినట్లు ఎవరికి వారు తమ మీదనే రాళ్ళు పడుతున్నట్లుగా కలత చెందారు. వారి మనస్సాక్షి వారిని అక్కడ నిలువనీయలేదు. ఒక్కరు కూడ నోరు విప్పలేదు. దొంగలవలె తలవంచుకొని అక్కడ నుండి తప్పించుకొని బయట పడాలని చూచి వెళ్ళిపోయారు. ఇప్పుడు ఆమె ప్రభువును చూస్తుంది. ఈయన శిక్షిస్తాడా, ఈయనలో పాపములేదు కదా అనుకుంటు న్నది. ఆయన కళ్లు పైకి లేచాయి. ఆమె నిలబడివున్నది.

'అమ్మా, వారెక్కడ వున్నారు. ఎవరును నీకు శిక్ష విధింప లేదా?' అన్నాడు. తడిఆరిన గొంతులో చల్లని నీళ్లు పోసినట్లు ఆమె హృదయంలో నెమ్మది వచ్చింది. 'లేదు ప్రభువా' అన్నది వణకుచున్న స్వరముతో. యేసు లేచి నిలబడి 'నేనును నీకు శిక్ష విధింపను, నీవు వెళ్లి ఇకను పాపము చెయ్యకుము' అన్నాడు.

(సశేషం)

# ఇయ్యుడి అప్పుడు మీకియ్యబడును

ఆ దినాలు యిప్పటిలాగా వెసులుబాటు సుఖసౌఖ్యాలు గల దినాలు కావు. చాల కరువుగా వుండేవి. వంద రూపాయలు కనబడటమే అరుదుగా వుండేది. నేడు వెయ్యి రూపాయల నోటు తరచుగా కనబడుతుంది. ఈనాడున్న లక్షల రూపాయల జీతం చేతికొక సెలఫోన్ ఆ దినాల్లో లేవు. సరే, నేను ఆ దినాల్లోనే ఒంగోలు చేరి సేవ చేస్తున్నాను. మామిడి పాలెంలో కల్వరి చర్చి మీటింగులు ఏర్పాటుచేసి కరపత్రికలు ప్రింటింగుకు ఇచ్చాడు. వాటి తాలూకు 250 రూపాయలు ప్రెస్‌లో కట్టాలి. నా దగ్గర వంద రూపాయలు మాత్రమే వున్నాయి. ఏం చెయ్యను, నాకు ఇతరులను అడిగే అలవాటు లేదు. దేవుడు నన్ను సేవకు పిలిచినప్పుడు నాలుగు సంగతులు స్పష్టంగా చెప్పాడు. అవి అతిక్రమిస్తే సేవకు పనికిరానన్నాడు. 1. అడుక్కోరాదు, 2. వస్తువులు అమ్మకూడదు, 3. అప్పు చేయకూడదు, 4. నీ భార్య ఉద్యోగం చెయ్యకూడదు అని చెప్పాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ పద్ధతులలోనే నా సేవ కొనసాగుతుంది.

ఇదిలా వుండగా ఒకరోజు నేను ఒంగోలు మార్కెట్ సెంటర్ దగ్గర వున్నాను. అప్పుడు బి.పాల్ అనే దైవజనుడు కలిశాడు. ఆయన సి.పి.యం. నుండి వచ్చి ఇస్లాంపేటలో సేవ చేస్తున్నాడు. ఆయనతో మాట్లాడుతూ నడుచుకుంటూ ఇస్లాంపేట వెళ్లాను. ఆయనేదో బంధ్లు కొనే వ్యవహారం మాట్లాడుతున్నాడు. అంతా గొప్ప గొప్ప మాటలు. ఆయన్ని విడిచి వెళ్లటానికి ఆత్మలో స్వతంత్రం కలగటంలేదు. ఏం చెయ్యాలి. బాహ్యంగా ఆయనతో మాట్లాడుతున్నానే కాని, అంతరంగంలో ప్రభువుతో మాట్లాడు తున్నాను. ఇంకెంతసేపని ఆయన దగ్గరుండను. సంబాషణ అంత ఆసక్తిగా లేదు. ప్రభువా నీకేది యిష్టమో అది నాకిష్టం లేకున్నా చేస్తాను చెప్పు ప్రభువా అని ప్రార్థించాను. అప్పుడు దేవుడు నా దగ్గరున్న వంద రూపాయలు ఆ దైవజనునికివ్వ మన్నాడు. భూమి కంపించినట్లు, ప్రాణం పోయినంత పనిగా అనిపించింది.

నాకే చాలా డబ్బు అవసరం. మీటింగులున్నాయి కదా ఏం చేయాలి? జేబులో చిల్లరన్నా లేదు. దశమభాగం ఒక పది రూపాయలు ఇవ్వడానికి. పైకి ఏవేవో మాట్లాడుతున్నాను. లోపల మాత్రం రంపంకోత జరుగుతుంది. నాకు వంద రూపాయలు వదలబుద్ధి కావడంలేదు. మేం మాట్లాడుకుంటూ వచ్చి చందా పెట్టె దగ్గర నిలబడ్డాం. నా ఆత్మ నన్ను చాలా తొందరపెడుతుంది వంద రూపాయలు చందా పెట్టెలో వెయ్యి... వెయ్యి... వెయ్యి... అని. నేను నో... నో... నో... అనుకుంటూ బైటకు వచ్చాను. ఆయన నా ప్రక్కన వున్నాడు. ఆయన జేబు నాకు కనబడుతుంది. ఆత్మ నాతో వంద రూపాయలు ఆయన జేబులో పెట్టు... పెట్టు... పెట్టు... అని చెప్తుంది. నేను ఊహు... ఊహు... అనుకుంటున్నాను.

ఈ గొడవంతా ఎందుకు మీటింగులు, పాంప్లెట్లు ఎటైనా పోనీయ్. ఆయన డబ్బులు ఆయనకిస్తే పోతుంది కదా అనుకున్నాను. ఇలాంటి తర్జన భర్జన మధ్య చివరికి ఆ వంద రూపాయలు ఆయనకిచ్చేశాను. యూదా ఇస్కరియోతు, అననీయ సప్పీరాలు, ధేమా, గెహాజీలు ఓడిపోయారు. టగ్ ఆఫ్ వార్‌లో క్రీస్తే గెలిచాడు. దేవుని స్తోత్రం హల్లెలూయ. (తరువాత తెలిసింది ఆయన మద్రాసు వెళ్లటానికి చార్జీ డబ్బుల కోసం ప్రార్థిస్తున్నాడంట. కానీ, నేను వంద రూపాయలు ఇస్తానని నూటికి నూరుశాతం ఆయన వూహించనేలేదని చెప్పాడు).

ఇప్పుడేంటి చేయటం అనుకుంటూ తిరిగి మార్కెట్ సెంటరుకు వెళ్తుండగా దేవుడు నన్ను రెవ. కె. జోసఫ్‌గారిని దర్శించమని చెప్పాడు. నేను క్లౌపేట వచ్చి జోసఫ్‌గారిని దర్శించి వందనం చెప్పి కూర్చున్నాను. అప్పుడు ఆయన నాతో 'మీటింగులు వున్నాయి. విక్రమరత్నె అనే ఆవిడ వస్తున్నారు. ఆమెకు తర్జుమా చేసేది నేనే. ఆమె వ్రాసిన పుస్తకాలు కొన్ని నన్ను చదవమన్నారు కాని, నేను చదువ లేదు' అన్నాడు. అప్పుడు నేను అయ్యా, అవన్నీ నేను చదివానని చెప్పి ఒక్కొక్క పుస్తకంలోని ముఖ్యమైన సంగతులు కొన్ని చెప్పాను. జోసఫ్‌గారు ఎంతో సంతోషించారు. వెంటనే రేచల్, రేచల్ అని పిలిచారు. అప్పుడే

...మిగతా 9వ పేజీలో

# ప్రయాణంలో మజిలి

జనవరి 9వ తేదీన గుంటూరు నుండి ఒక దైవజనుడు ఫోన్ చేసి క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రికను ఢిల్లీలోని రిజిస్ట్రార్ అఫ్ న్యూస్ పేపర్‌లో రిజిస్టర్ చెయ్యటానికి సహాయం చెయ్యమని అడిగాడు. నేను గుంటూరు 10వ తేదిన వెళ్ళి ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన కాగితాలను పరిశీలించాను.

7 సంవత్సరాల క్రితం 'హన్నాకృప' పత్రిక రిజిస్ట్రేషన్ విషయంలో ఇటువంటి సమస్యనే నేను కూడా ఎదుర్కొ వలసి వచ్చింది. ఢిల్లీలోని ఆఫీసు వారితో ఉత్తరప్రత్యుత్తరాకే నాలుగు వందలు ఖర్చయ్యాయి.

ఢిల్లీలో ఉద్యోగం చేస్తున్న జస్వంత్‌లాల్ అనే వ్యక్తి ఉత్తరం వ్రాశాడు. ఆయన అన్యుడై రక్షింపబడిన వ్యక్తి. ఆనయ బహు శ్రమ తీసుకొని హన్నాకృప పత్రికను రిజిష్టరు కావడానికి కారకుడైనాడు. ఇప్పటికి నాలుగు సంవత్సరాల క్రితం ఆయన ఢిల్లీ వదలి స్వస్థలమైన కోవూరులో కొంతకాలం నివసించ సాగాడు. హన్నాకృప పత్రికను ఆయనకు పంపించేవారము.

గత రెండు సంవత్సరాలుగా జస్వంత్‌లాల్‌గారి అడ్రసు మాకు తెలియలేదు. ఇప్పుడు గుంటూరులోని దైవజనుని పత్రిక సమస్యను జస్వంత్‌లాల్‌గారు పరిష్కారము తెలియజేయ గలరని ఆశించి, వారి స్వగ్రామమైన కొవ్వూరు వెళ్ళాలని బయలుదేరి, రాజమండ్రిలో రైలుదిగాను. అప్పటికే చీకటి పడింది. రాజమండ్రి నుండి కోవూరు వెళ్ళే బస్సు ఎక్కాను. అప్పుడు రాత్రి 9 అయింది. కోవూరు వెళ్ళాక ఏదైనా ఒక చర్చీకి వెళ్లి సాధుగారి చర్చీ ఎక్కడో కనుక్కోవాలి. అంతకు ముందు నేనెప్పుడూ కొవూరు చూడలేదు. నాకు తెలిసిన వారెవ్వరూ లేరు. మనసులో ప్రార్థన చేసుకుంటూ బస్సెక్కి కూర్చున్నాను. బస్‌లో నాప్రక్కన ఒక పెద్దాయన కూర్చున్నాడు. ఆయన ప్రక్కన ఒక నడివయస్కురాలు కూర్చున్నది. నా చొక్కామీదవున్న దేవుని వాక్యమున్న బ్యాడ్జీ చూసి, నా ప్రక్కన కూర్చున్నాయన పలకరించి, 'ఏ సహవాసంలో పనిచేస్తున్నారు' అని అన్నాడు. 'ఏ సహవాసంతో కలిసిలేను' అని చెప్పాను. 'మరి మీకు జరుగుబాటు ఎలా?' అన్నాడు. 'దేవుడే డైరెక్టుగా ఇస్తాడు' అని చెప్పాను. అలా దేవుని గురించి మాట్లాడుతూ, నా సాక్ష్యం ఆయనకు చెప్తూ కోవూరులో ఏదైనా చర్చీ దగ్గరకు నన్ను తీసుకెళ్ళమని చెప్పాను. అదే వరుసలో కూర్చున్న ఆ నడివయస్కురాలు కలుగుజేసుకొని 'ఏ చర్చీకి వెళ్ళాలండీ' అంది.'సాధుగారి చర్చీకి' అన్నాను. 'మా యింటి ప్రక్కనే ఆ చర్చీ' అని అంది ఆమె.

ఈ రాత్రి ఎన్ని వీధులు తిరగాలో, ఎంతమందిని అడ గాలో అని మదనపడుతున్న నాకు సాధుగారి చర్చీకి నడిపించా ల్సిన వ్యక్తిని నేను ప్రయాణిస్తున్న బస్‌లో నా సీటు ప్రక్కనే కూర్చుండ బెట్టిన ప్రభువు కృపకై ఆయనకు స్తుతులు చెల్లించాను. ఆమె పేరు దైవాశీర్వాదం. మేము బస్ దిగి కొంచెం దూరం నడవగానే ఆ చర్చీ సభ్యులు విల్సన్‌గారు ఎదురయ్యారు. ఆనను పరిచయం చేసి ఆ స్త్రీ వెళ్లిపోయింది. మీరు ఎక్కువదూరం చర్చీకి వెళ్ళనవసరం లేదు. పది గజాల దూరంలో వున్న ఒక యింటివద్ద కుటుంబ ప్రార్థనకు పాస్టరు దానియేలుగారు ఇరవై నిమిషాల్లో వస్తారు అని చెప్పారు. కాని అక్కడికి వెళ్లిన కాసేపటికే పాస్టరు దానియేలుగారు వచ్చారు. నేను విషయం చెప్పినప్పుడు, జస్వంత్‌లాల్‌గారు హైదరాబాద్‌లోని స్వంత ఇంట్లో వుంటున్నా డని చెప్పి ఇంటి అడ్రసు, సెల్ నంబరు ఇచ్చారు. అప్పటికి రాత్రి తొమ్మిదిన్నర అయింది.

వెంటనే బయలుదేరి రాజమండ్రి వచ్చి బస్‌లో విశాఖ పట్నం వచ్చి, ఉదయం ఏడు గంటలకు జస్వంత్‌లాల్ గారికి ఫోన్ చేశాను. నాలుగు సంవత్సరాల తర్వాత ఫోన్‌లో కలుసుకొని ప్రభువునందు సంతోషించాము. ఇంతలో సికింద్రాబాద్ నుండి టాలెంట్ ఫర్ క్రైస్ట్ స్థాపకులు సునిత్‌కుమార్‌గారు ఫోనులో నన్ను పిలిచారు. సునిత్‌కుమార్ సికింద్రాబాద్‌లో 'సేవ్ ఏ ఛైల్డ్' అనే సంస్థను స్థాపించి, అనాధ పిల్లలకు సేవ చేస్తున్నారు. రెండు క్రైస్తవ పుస్తకశాలలు సికింద్రాబాద్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్ బస్టాండ్ వద్ద ఒకటి నారాయణగూడలో ఒకటి నడిపిస్తున్నారు. నా రచనలు చదివి అభినందించారు. ఆయన ఫోనులో మాట్లా డుతూ ఒక పత్రిక రిజిస్ట్రేషన్ విషయం వివరణ అడిగారు.

ప్రభువు సేవ చేస్తున్న తన బిడ్డలు ఎన్ని వందల వేలమైళ్ళ దూరంలో నివశిస్తున్నప్పటికి ఆయన సేవార్ధమై, ఆయన సేవకులను ఆయన నెట్‌వర్క్‌లో ప్రభువు కలుపుతూ యధార్ధంగా సేవ చేసేవారిని ఆయన కనిపెట్టియుండి వారి సమస్యలను ప్రభువే తీరుస్తుంటాడు.

ఆయన నామమునకు స్తుతి స్తోత్రములు కలుగును గాక!

H



**ORTH AST EST OUTH**

## హోలీల్యాండ్ టి.వి. స్టేషన్ మూసివేత

1996 నుండి “అల్ మహెద్” అనే పేరుతో నడుపబడుతున్న క్రైస్తవ టి.వి. ఛానెల్ కొన్ని భద్రతా మరియు ఆర్థిక కారణాల వలన మూయబడుటకు సిద్ధంగా ఉంది. నేటివిటి (అల్ మహెద్) అనే ఛానల్ మిడిల్ ఈస్ట్‌లో క్రైస్తవ సువార్త ప్రకటిస్తూ జయకరంగా ఉండినది. అయితే పాలస్తీనా అధికారులు, తీవ్రవాదుల బెదిరింపులు మరియు ఆర్థిక సమస్యలు తోడగుట ద్వారా మూసివేతకు సిద్ధపడింది.

అరబ్ ప్రపంచములో క్రైస్తవ్యుల స్వాతంత్రం ఎంత దీనితో వెల్లడౌతుంది. దీని స్థాపకుడైన సమీర్ కుమ్‌సీహ్‌నకు అనేకసార్లు చంపుతామంటు ఫోన్‌కాల్స్ చేసేవారు. ప్రస్తుతం ఈ ఛానల్ సంవత్సరానికి 25 లక్షలకుపైగా అప్పులలో ఉందని తెలియవచ్చింది.

## క్రిస్టియన్ హాస్పిటల్‌పై దాడి

నిజామాబాద్, జనవరి : నిజామాబాద్ జిల్లా మరొకసారి క్రైస్తవులపై దాడికి వేదికగా నిలిచింది. జిల్లాలోని లింగంపేటలో కొన్ని సంవత్సరాలుగా కుల,మత,ప్రాంత,వర్గ విబేధాలు లేకుండా రోగులకు వైద్యసేవలు అందుస్తున్న క్రిస్టియన్ హాస్పిటల్‌పై లింగంపేట గ్రామస్తులు దాడి చేశారు. హాస్పిటల్‌లోని మేరిమాత విగ్రహాన్ని ధ్వంసం చేశారు.

వివరాలు పరిశీలిస్తే రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రపంచం మొత్తం కూడ ఎయిడ్స్ రోగులను ఆదుకోండి, వివక్ష చూపకండి అని నినాదాలు చేస్తుంటే అవి మాలాంటి వారికి కాదన్న రీతిగా లింగంపేట వాస్తవ్యులు ఎయిడ్స్ రోగులను అక్కున చేర్చుకుంటున్న క్రైస్తవ వైద్యశాలపై పైశాచికంగా దాడిచేశారు. ఎయిడ్స్ రోగులకు వైద్యసేవలు అందించకూడదని వారు ఆటంకం కలిగించారు. నచ్చచెప్ప ప్రయత్నించిన సర్పంచ్ సాయగౌడ్‌పై కూడ గ్రామస్తులు దాడి చేశారు. పోలీసులు రంగప్రవేశంతో ప్రశాంత వాతావరణం నెలకొంది.

## క్రైస్తవుల మధ్య హిందూ మత ప్రచారం

నెల్లూరు, జనవరి 4 : క్రైస్తవ సంస్థ అయిన వై.యం.సి.ఎ. (యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్) గ్రౌండ్‌లో ది హ్యాండ్‌ల్యూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమరనాథయాత్ర ప్రదర్శన పేరుతో మతమార్పిడి ప్రయత్నాలు జరిగినట్లు క్రైస్తవులు ఆందోళన చెందారు.

వివరాలు పరిశీలిస్తే మంచుతో చేసిన శివలింగాన్ని హెచ్.హెచ్.ఓ. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యం. రాజారెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవులదైన వై.యం.సి.ఎ. గ్రౌండ్‌లో ఏర్పాటు చేయటం వెనుక ఆంతర్యమేమిటి? అక్కడ అనేకమంది దర్శించుకోవాలని దక్కన్ క్రానికల్స్ న్యూస్ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆంతర్యమేమిటి? వీధిలో స్టార్స్ కట్టినందుకే మతమార్పిడి అంటూ ఇద్దరు పాస్టర్లను, ఒక క్రైస్తవ భక్తుని చంపి 15 నుండి 25 చర్చీలు తగులబెట్టిన హిందూ మత తీవ్రవాదులకు హిందూ మత మార్పిళ్ళపై పెదవి విప్పరేమని క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు.

క్రైస్తవులపై దాడులు క్రైస్తవుల మనోధైర్యాన్ని దెబ్బతీయుటకే కొన్ని సంఘవిద్రోహ శక్తులు కుట్రపన్నుతున్నట్లు క్రైస్తవలోకం ఆందోళన చెందుతున్నది. (దక్కన్ క్రానికల్స్, జనవరి 5)